గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధసంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.పి

సంపుటి 16 సంచిక 264 * హైద్రాబాదు 9—10—1963 బుధవారం * 4 పేజీలు 7 నయాపైసలు

బారిసాల్ జిల్లాకు తుఫాను తాకిడి: 9 మంది మృతి

ఢాకా, అక్టోబరు 8

ఈవేళ వెల్లవారుజామున కొన్ని గంటల పాటు బారిసాల్ జిల్లాకు 100 మైళ్ళ వేగాన వీచిన తుఫానుగాలి తాకిడి వలన 9 మంది చనిపోయారు, పబువురు గాయపడ్డారు. అనేక ఇండ్లు కూలిపోయాయి. బారిసాల్ నగరంవద్ద కీర్తన్ ఖోలానదిలో కొన్నిపడవలు మునిగి పోయాయి. ఢాకా- బారిసాల్ ల మధ్య టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాలు అన్నీ తెగి పోయాయి.

కాంగ్రెస్‌వారిపై అవినీతి ఆరోపణల దర్యాప్తు విధానం



నరసీ నగర్‌లోని హోం గార్డు దళాల శిక్షణ కేంద్రానికి 8వ తేదీన ఉదయం రాష్ట్రాధిక ప్రముఖ్ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. హోం గార్డుల కర్తవ్యాలను గురించిన ప్రదర్శన విన్యాసం, హోం గార్డు ప్రమాణాల స్వీకరణ కూడా జరిగింది.

ఉక్రెయిన్‌నుండి 9 టర్బయిన్ల సప్లయి: 4న్నర లక్షల కిలోవాట్ల విద్యుదుత్పత్తి కృషి

కలకత్తా, అక్టోబరు 8

4 న్నర లక్షల కిలోవాట్ల విద్యుతును ఉత్పత్తి చేయగల తొమ్మిది టర్బయిన్‌లను 1964 నాటికి రష్యా, భారత దేశానికి పంపిస్తుంది.

లెనిన్‌గ్రాడ్ నుండి అందిన ఈసమాచారాన్ని టాస్ వార్తాసంస్థ వెలువరించింది.

50 వేల కిలోవాట్ల విద్యుదుత్పాదన శక్తిగల మొదటి టర్బయిను త్వరలోనే మధ్యప్రదేశ్‌లోని కోర్బా ధర్మల్ ప్లాంటు నిమిత్తము పంపించబడుతుంది. ఈప్లాంటు రష్యా సహాయముతో స్థాపించబడుతున్నది. ఈ టర్బయిను లెనిన్‌గ్రాడ్‌లో మెటలర్జికల్ ప్లాంటులో ఏర్పాటై ఉంది.

మిగిలిన ఎనిమిది టర్బయిన్‌లు వచ్చేయేడాది భారతదేశానికి చేరతాయి వాటిలో రెండు కోర్బాప్లాంటుకోసం, మూడు బిహారు రాష్ట్రముకొరకు, రెండు ఉత్తర ప్రదేశ్‌కొరకు, ఒకటి మద్రాసు రాష్ట్రములోని నైవేలి కొరకు పంపించబడుతాయి.

.....

ఐ. ఏ. బెనడిక్టోవ్

న్యూఢిల్లీ, అక్టో 8

భారత దేశంలోని రష్యా రాయబారి ఐ. ఏ. బెనడిక్టోవ్ ఈవేళ విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూను కలిశాడు. రుమేనియా రాయబారి హోరాటి ఇనాకు కూడా ఆయనను కలిశారు.

విచారణసభ నిర్ణయం

ఆంధ్రప్రదేశ్‌తో సహా ఆరు రాజ్యాలనుండి వచ్చిన అవినీతి ఫిర్యాదులపరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబరు 8

కాంగ్రెసు అవినీతి ఫిర్యాదు విచారణ సంఘము యీ వేళ సమావేశమై ఆంధ్రప్రదేశ్, బిహారు, గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూరు రాజస్థాన్ రాష్ట్రాలకు సంబంధించిన కాంగ్రెసు వారిపై వచ్చిన అవినీతి ఆరోపణలను గురించి పరిశీలించింది; ఈ ఆరోపణల విషయమై జరిగే కార్యక్రమ పద్ధతిని కూడా ఈ సంఘము నేడు నిర్ణయించింది. గంటసేపు జరిగిన ఈ సమావేశానికి సంఘము సభ్యులు ముగ్గురూ- శ్రీ కామరాజ్, శ్రీ మురార్జీ, శ్రీ జగజీవనరాం— హాజరయ్యారు.

పంజాబ్, కేరళ రాష్ట్రాలలో కాంగ్రెసు వారిపై అవినీతి ఆరోపణలను గురించి ప్రధాని శ్రీ నెహ్రూ స్వయముగా పరిశీలిస్తున్నందున ఆ రాష్ట్రాల ఫిర్యాదుల విషయము నేటి సమావేశములో ఆలోచించబడలేదు.

ఆరోపణకు సంబంధించి జరిగే కార్యక్రమ పద్ధతిని ఇలా అనుసరించాలని ఉపసంఘము నేడు నిర్ణయించింది:

ఫిర్యాదీలను సాక్ష్యము ఇవ్వడానికి పిలుస్తారు. ఆరోపణలు నిజమనితోస్తే ఆరోపణలకు గురైనవారు సంజాయిషీ ఇచ్చుకొనే అవకాశంఇస్తారు. తర్వాత దర్యాప్తు మొదలవుతుంది. ఆరోపణలు సరైనవి కావనితోస్తే కేసు మూసి వేస్తారు. ఆరోపణలు అసత్యమైనవని తోస్తే ఫిర్యాదీమీద చర్య తీసుకుంటారు. ఫిర్యాదీ కాంగ్రెసేతర వ్యక్తి అయినట్లయితే అతనిపై చట్టరీత్యాచర్య తీసుకోడానికి ఆరోపణలకు గురైన వ్యక్తికి అనుమతిని ఇస్తారు.

ఈ అవినీతి విచారణ సంఘం తిరిగి 10 వ తేదీన సమావేశమౌతుంది.

పార్లమెంటరీ బోర్డు సమావేశం

ప్రధానముగా రేపు సమావేశం కానున్న కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డువారు ఈ వేళ ఒక లాంఛన ప్రాయసమావేశం జరిపారు. ఉత్తరప్రదేశ్‌లో పరిణామాలు చర్చకువచ్చాయి. భిన్నవర్గాలమధ్య రాజీకి ప్రయత్నిస్తున్న శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రిణి శ్రీమతిసుచేతా కృపలానీతో మంతనాలు కొనసాగిస్తారు. భిన్నవర్గ నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ రేపటిబోర్డు సమావేశానికి పిలిపించబడ్డారు. నేటి సమావేశం అనంతరం శ్రీ శాస్త్రి ప్రధాని నెహ్రూ కలిశారు.

రేపు సాయంత్రం కాంగ్రెసు కార్యవర్గం కూడా సమావేశమౌతుంది.

నేటి సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, కామరాజ్, మురార్జీ, జగజీవనరాం, ఇందిరాగాంధి, కార్యదర్శులు కె. కె. షా, జగన్నాథరావు చవ్రకి హాజరైనారు.

హైదరాబాద్, అక్టో 8

పంచాయతిరాజ్‌మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి రాష్ట్రశాసనసభకు తాండూరు నియోజకవర్గంనుండి ఎన్నికైనందుకు అభినందిస్తూ ఆ ఎన్నికను ఛాలెంజి చేస్తూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ ఎస్. చంద్రశేఖర్ కావించిన దరఖాస్తును ఏకసభ్య ఎన్నికల ట్రిబ్యునల్ నేడు తోసివేసింది.

న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారి తీర్పునిచ్చారు.

డా॥ చెన్నారెడ్డి శ్రీ చంద్రశేఖర్‌పై 251 ఓట్ల మెజార్టితో గెలుపొంది ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు, సిబ్బందికి గృహవసతి

ఢిల్లీ కలకత్తా బొంబాయి మద్రాస్ నగరాలకై రు. 140 కోట్ల పథకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాస్‌లలో ప్రభుత్వ కార్యాలయకు మరియు సిబ్బందికిగల గృహవసతికి కొరతను నివారించడానికై రు 140 కోట్లతో కేంద్ర వసులు గృహవసతి పునరావాస శాఖ మంత్రాంగం ఒక కార్యక్రమాన్ని సిద్ధంచేసింది.

ఈ కార్యక్రమం వచ్చేవేడు సంవత్సరాలలో అమలు ఇరుపబడుతుంది. దీనిని అనుసరించి 59 లక్షల చదరపు అడుగుల కార్యాలయ వసతి నిర్మించికై 74 వేల ఇండ్లు నిర్మించబడుతాయి. ఢిల్లీలో 55467 బొంబాయిలో 9811 కలకత్తాలో 3210 మద్రాస్‌లో 5487 ఇండ్లు నిర్మింపబడుతవి. ప్రభుత్వ కార్యాలయాలకై వసతి కల్పనకుగా మరు. 1917 కోట్ల విలువచేసే భూమి ఖరీదు చేయబడుతుంది. ప్రభుత్వ కార్యాలయాలకై ఢిల్లీలో 39.88 లక్షల చదరపు అడుగులు బొంబాయిలో 4.88 లక్షల చదరపు అడుగులు కలకత్తాలో 12.78 లక్షల చదరపు అడుగులు మద్రాస్‌లో 1.34 లక్షల చదరపు అడుగుల వసతి కలభవనాలు నిర్మింపబడుతవి.

.....

డా॥ పి.సి. అలెగ్జాండర్ న్యూయార్కు ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టో 8

ఐక్యరాజ్యసమితి సాంకేతిక సలహాదారు పదవిని స్వీకరించే నిమిత్తము చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కమీషనరు డా॥ పి.సి. అలెగ్జాండరు రేపు బైలుదేరి న్యూయార్కుకు వెళ్ళుతున్నారు. ఆయన రెండు సంవత్సరాల పాటు న్యూయార్కులో వుంటారు.

నేపాల్‌కు చైనా ఇచ్చిన సిమెంట్ ఫ్యాక్టరీ వాగ్దానము పూర్తి చేసుకునే అవకాశం పుష్కలం

కాట్మండు, అక్టో 8

1956లో చైనా - నేపాల్‌కు సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించి ఇస్తానని చేసిన వాగ్దానాన్ని తీర్చుకొనటకు తూర్పు ఐరోపాదేశాలనుండి సిమెంట్ ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమైన యంత్రాలు కొనదలుస్తే ఏదేశంగూడ చైనాకు ఆ యంత్రాల ఇవ్వ సిద్ధపడటంలేదని తెలుస్తున్నది.

అందువల్ల చైనా నేపాల్‌కు చేసిన తనవాగ్దానాన్ని పూర్తి చేసుకోలేకపోవచ్చును.

కాన్పూరు నగరంలో అవాంతర పరిస్థితి: గవర్నరు ప్రకటన

లక్నో, అక్టో 8

ఉత్తర ప్రదేశ్ గవర్నరు కాన్పూరునగరంలో అవాంతర పరిస్థితిని ప్రకటించారు.

ఈఅవాంతర పరిస్థితినేటినుండినవంబరు 15వతేదీవరకు అమల్లోఉంటుంది.

నగరంలోని అత్యవసర సర్వీసులకు చెందిన సిబ్బంది అంతా సమ్మె చేయడానికి పూనుకుంటున్నందున ఈఅవాంతర పరిస్థితి ప్రకటన జరుగవలసి వచ్చినది. ఈ ప్రకటన ప్రకారం అత్యవసర సర్వీసులవారు తమ పదవి బాధ్యతలను నిర్లక్ష్యం చేయరాదు, గైరుహాజరు కారాదు.

.....

ఇరాక్ మంత్రిమండలి పునర్ నిర్మాణం

బీరుట్, అక్టో 8

ఇరాక్ మంత్రివర్గ పునర్ నిర్మాణ సందర్భంగా ముగ్గురు మంత్రులు రాజీనామా ఇవ్వడం మరో నల్గురు క్రొత్తవారిని నియమించడం జరిగింది.

తాన్‌సేన్ ప్రాణాలు కాపాడిన గాయని

మణుల సమాధులు

అహ్మదాబాద్, అక్టో 8

మహాగాయకుడు తాన్‌సేన్ అంతర్ జ్వలన బాధకు గురికాకుండాచేసి ఆతని ప్రాణాల్ని కాపాడిన తాన, రిరి అను ఇరువురు సోదరీమణుల సమాధులు- నాల్గు శతాబ్దుల నాటివి- జాగ్రత్తపరచడానికి తగు చర్యలు తీసుకోవలసినదని గుజరాత్ ప్రముఖ పురావస్తుశాస్త్రవేత్త డా॥ హరిభాయి గోదానీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

1572 నాటి గాథ ఇది. వ్యాధి పీడితురాలైన కుమార్తె కోర్కె తీర్చేందుకు తాన్‌సేన్ "దీపక రాగం" ఆలపిస్తాడు. మందిరమంతా జ్యోతిర్మయం కావడ తోపాటు ఆతనిలోలోన కూడా అగ్ని జ్వలన బాధ ప్రారంభమౌతుంది. ఆ బాధను అపనయించే "మలహారిరాగం" తాన్‌సేన్ పాడజాలని స్థితిలో ఆ రాగం పాడగలవారికోసం వెతుకుతాడు. ఉత్తర గుజరాత్‌లోని వాడ్‌నగరం సమీపాన ఒక చెరువువద్ద తాన, రిరి అను సోదరీమణులు తాన్‌సేనుకు కలిశారు; వారు "మలహారిరాగం" పాడి తాన్‌సేన్ తపన మాన్పారు. తాన్‌సేన్ ఢిల్లీకి వచ్చి అక్బరు చక్రవర్తితో చెప్పి ఆ ఇరువురు సోదరీమణుల్ని సన్మానించాలని కోరాడు. కాని సంఘం కట్టుబాట్ల ప్రకారము వారు అక్బరు ఆస్థానానికి పోలేకపోయారు, ఆత్మాహుతి కావించుకున్నారు. వారు మలహారిరాగం పాడిన ప్రదేశానికి ఫర్లాంగు దూరంలోనే వారి సమాధులు ఉన్నాయంటారు. తాన, రిరి ప్రముఖ గుజరాతీ గాయక కవి శ్రీ నరసింగ్ మెహతా మునిమనుమరాళ్లని కూడా చెబుతారు.

.....

రాష్ట్ర కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీ

(గోలకొండపత్రిక విలేఖరి)

హైదరాబాద్, అక్టో 8

రాష్ట్రకబడ్డీసీనియర్సు ఛాంపియన్‌షిప్‌కు దరఖాస్తులు ఈనెల 25వ తేదీ వరకు పార్లమెంటుకు సమర్పించిన జట్లు సదరు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జె. శంకర్‌గౌడు (సుభాష్ నగరు)కు దస్తుములతోసహా చేరవలసి వుంటుందని తెలియజేస్తున్నారు. ప్రభుత్వ శాఖలకు చెందిన జట్లయితే పదిరూపాయలు, ప్రయివేటు జట్లు ఏడురూపాయలు రుసుము చెల్లించాలి. ఈ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టునుఎన్నుకొని 1964 ఫిబ్రవరిలో కలకత్తాలో జరుగనున్న జాతీయకబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీకి పంపుతారని కూడా తెలుస్తున్నది. జిల్లాల నుంచి కబడ్డీ టీములు పాల్గొనవచ్చును.

నేడు జూనియరు కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో మల్కాపేట స్పోర్ట్స్‌గ్రౌండు జట్టు- విట్టరి స్పోర్ట్స్‌గ్రౌండు జట్టుపైన 10 పాయింట్లతో సర్దార్ స్పోర్ట్సుక్లబ్- శాంతిక్లబ్‌పైన 35 పాయింట్లతో గెలుపొందినాయి.

సమాన స్థాయి వచ్చేవరకూ తెలంగాణ ప్రాంతీయ సంఘం కొనసాగాల్సిందే: హయగ్రీవాచారి

హైదరాబాద్, అక్టోబరు 8

అన్నిరంగాలలోనూ -విద్యారంగముతోసహా- ఆంధ్రప్రాంతము- తెలంగాణాల మధ్య సమానస్థాయి సాధించబడేవరకూ తెలంగాణ ప్రాంతీయ సంఘము కొనసాగాల్సి ఉంటుందనీ ప్రాంతీయ సంఘానికి కాల వ్యవధియేమీ రాష్ట్రపతి ఉత్తర్వులో లేదనీ ఈవేళ తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి తెలియజేశారు.

తెలంగాణ ప్రాంతీయ సంఘంవల్ల రాష్ట్రహార్దిక వీనీకరణకు ఆటంకము ఉంటుందనే వాదనను ఆయన తోసిపుచ్చి తెలంగాణ ప్రజలకు ప్రాంతీయ సంఘము ఒక ఊరడి పువంటిదన్నారు.

తెలంగాణ ప్రాంతీయ సంఘానికి రాష్ట్రప్రభుత్వమునుండి అన్నివిధాలా సహకారము లభిస్తున్నదిగాని భిన్న భిన్న అభివృద్ధి కార్యక్రమాలపాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ అధికారుల నుండి అటువంటి సహకారము అందడము లేదని శ్రీ హయగ్రీవాచారి అన్నారు ఇతరవరకూ గ్రామీణ విద్యుత్ సరఫరా పథకాలకు ప్రాధాన్యము ఇవ్వాలని కోరుతూ వచ్చిన ప్రాంతీయ సంఘము ఇప్పుడు ప్రాధాన్యాన్ని తెలంగాణ గ్రామాలన్నింటికీ మంచినీటి సప్లయి పథకాలు అమలు జరిపే కార్యక్రమానికి ఇవ్వాలని కోరుతున్నదన్నారు.

తెలంగాణా మిగులు నిధులు 22.70 కోట్ల నుండి 3 కోట్లు ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికిగాను గాంటుగా ఇచ్చారు. 2.20 కోట్లు గ్రామీణ విద్యుత్ సరఫరా పథకాలకు, 1.30 కోట్లు పి. డబ్ల్యు. డి. రోడ్లకు, 1.51 కోట్లు జిల్లా పరిషత్తు రోడ్లకు ఖర్చు చేయబడ్డాయి. అంటే ఇప్పటికి 9.80 కోట్లు వెచ్చింపబడ్డాయన్న మాట.

62-63, 63-64 సంవత్సరాల ఆదాయాల నుండి మరో 8.75 కోట్ల మిగులు కూడా లభించాల్సిఉంది. ఆర్. టి. సి. కి పెట్టుబడిగా ఇచ్చిన 2.39 కోట్లు, పారిశ్రామిక ధర్మకర్తృత్వనిధికి ఇచ్చిన 3.11 కోట్ల ధనం విషయం రాష్ట్రప్రభుత్వంతో పేచీలో ఉందని శ్రీ హయగ్రీవాచారి వివరించారు. మాజీ నిజాం స్టేట్ రైల్వే పద్దులకు సంబంధించి రైల్వే బోర్డు నుండి 6 కోట్ల దాకా ప్రాంతీయ సంఘానికి అందాల్సిఉన్నట్లు ఈ మధ్య ఎం. సిల సమావేశములో అక్బరలీ ఖాన్ వెల్లడించినట్లు కూడా శ్రీ హయగ్రీవాచారి తెలియజేశారు.

పోచంపాడు ప్రాజెక్టు పని మందకొడిగా సాగుతున్నదనీ దానికై ఎక్కువ మొత్తం కేటాయించి శ్రీశైలముప్రాజెక్టుతో సమానస్థాయి దానికి కల్పించాలనీ కూడా శ్రీ హయగ్రీవాచారి కోరారు. తెలంగాణాలోను, రాయలసీమలోను విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించాలని ప్రాంతీయ సంఘం నిన్న సమావేశమై తీర్మానించినట్లు కూడా ఆయన వెల్లడించారు.

.....

కాశ్మీర్ నాయకత్వం పోటీ నుండి సాదిఖ్ విరమణ

శ్రీనగరు, అక్టో 8

జమ్మూ కాశ్మీరులో అధికార పక్షం జాతీయ మహాసభ ఉపాధ్యక్షుడు, ప్రస్తుత ఆపద్ధర్మ ప్రభుత్వం సీనియర్ సభ్యుడు జి. ఎం. సాదిఖ్ శాసనసభా పార్టీ నాయకత్వానికి పోటీ నుండి విరమించుకుంటున్నట్లు ఈవేళ ప్రకటించబడింది.

తాను జాతీయ మహాసభ పార్టీ కొరకు పనిచేయడానికే అభిలషిస్తున్నట్లు సాదిఖ్ ఈవేళ వెల్లడించాడు.

ఈ సాయంత్రం జాతీయ మహాసభ కార్యవర్గం ఒక గంటసేపు సమావేశమైనప్పుడు సాదిఖు తన నిర్ణయాన్ని ప్రకటించాడు. నూతన నాయకుని ఎన్నికకై శాసనసభాపక్ష రేపు సమావేశం కాగలదు.

సాదిఖు నిర్ణయాన్ని బక్షీ గులాం మహమ్మద్ నేటి పార్టీ కార్యవర్గ సమావేశంలో తెలియజెప్పారు. రేపు నూతన నాయకుని ఎన్నిక సంభవిస్తుందనీ తానెవరిపేరూ ప్రతిపాదించడము లేదనీ కూడా బక్షీ అన్నాడు.

పార్టీ సమావేశంలో నూతననాయకుని ఎన్నిక వ్యవహారం ఆలస్యం కాకపోయేట్లయితే రేపే బక్షీ గులాం మహమ్మద్ ఢిల్లీ వెళ్తాడు.

హయ్యరు సెకండరీ పరీక్షలు

న్యూఢిల్లీ, అక్టోబరు 8

కేంద్ర హయ్యర్ సెకండరీ విద్యామండలి 1934 మార్చి, ఏప్రిల్ నెలలలో నిర్వహించే హయ్యరు సెకండరీ, హయ్యరు సెకండరీ లెక్నికల్, హయ్యర్ సెకండరీ మల్టీపర్పస్, హయ్యర్ సెకండరీ ఏక సంవత్సర తరగతి-యీ పరీక్షలకు హాజరుకాగోరే ప్రైవేటు అభ్యర్థులు దరఖాస్తులు పంపుకునే దుకూ, రుసుము చెల్లించేదుకూ ఆఖరు తేదీ 1933 అక్టోబరు 16. అయితే, ఆగడువు దాటిపోయిన అనంతరం, నిర్దేశించిన అదనపు రుసుము చెల్లిస్తే యీ పరీక్షలకు దరఖాస్తులనూ, రుసుములనూ 1933 అక్టోబరు 31వ తేదీ వరకూ స్వీకరిస్తారు.

ఈ కేంద్ర విద్యామండలి నిబంధనల మేరకు, యీ పరీక్షలకు హాజరయ్యేందుకు తగు యోగ్యతలుగల ప్రైవేట్ అభ్యర్థులు "కేంద్రహయ్యర్ సెకండరీ విద్యామండలి కార్యాలయం 17-బి, ఇంద్రప్రస్థ మార్గ్, న్యూఢిల్లీ-1" అనే చిరునామాకు ఒక రూపాయి పరిశీలిత దరఖాస్తు ఫారాలను తెప్పించుకోవచ్చు.

పరిగణన పొందిన పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు యీ పరీక్షలకు దరఖాస్తులు పంపుకునేదుకు గడువు 1963 నవంబరు 18. ఆగడువు దాటితే, అదనపు రుసుముతోసహా వారు 1963 డిసెంబరు 2 లోగా దరఖాస్తులను పంపుకోవచ్చును.

సిరిమావో-నాసర్ మంతనాలు

చైనా— ఇండియా సరిహద్దు వివాదానికి నూతన పరిష్కార మార్గం ఆలోచించవచ్చునని భావన

కెయిరో, అక్టో 8

గురువారంనాడు కెయిరో చేరుతున్న సింహళ ప్రధానమంత్రిణి శ్రీమతి సిరిమావో బండారునాయకే- ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కర్నల్ నాసర్‌ల మధ్య చైనా- ఇండియా వివాదాన్ని గురించి పరిష్కారానికి నూతనావకాశాలు పరిశీలించేందుకు చర్చలు జరుగవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు కొలంబో రాజ్యాలు సరిహద్దు వివాదం పరిష్కారానికి కొత్త ప్రయత్నాలు చేయాలంటు గతవారం అలెగ్జాండ్రియాలో నాసర్ 300 మంది ప్రపంచ జర్నలిస్టుల సమావేశంలో ప్రకటించడం ఈ ఊహకు మరింత అవకాశమిచ్చింది.

కెయిరోలోని భారతరాయబారి అజీంహుస్సేన్, నిన్న యు. ఏ. ఆర్. ప్రధాని అలీసబ్రీతో మంతనాలు జరిపారు. ఇరువురూ నాసర్- సిరిమావోల చర్చలను గురించే మాట్లాడుకున్నట్లు భావిస్తున్నారు కూడా.

శ్రీమతి సిరిమావో గురువారం నాడు సాయంత్రం, మళ్ళీ శనివారం నాడు నాసర్‌ను కలిసి చర్చలు జరుపుతారు. ఆమె కెయిరోలో ఫెమినిస్టు యూనియన్ సమావేశంలో కూడా ప్రసంగిస్తుంది. నేతమిల్లుకు జాతీయ పరిశోధన కేంద్రానికి, నాసర్ కార్ ఫ్యాక్టరీకి కూడా ఆమె వెళ్తుంది. అశ్వన్ డాం, పిరమిడ్లు, తదితర చారిత్రక ప్రదేశాలను కూడా ఆమె సందర్శిస్తుంది.

ఇండియాకు యు. ఎస్. సైనిక సహాయం

వాషింగ్‌టన్, అక్టోబర్ 8

యునైటెడ్ స్టేట్సు భారతదేశానికి సైనిక సహాయమిచ్చేందుకు 6 మిలియన్‌ల రెండువేల డాలర్ల గత సంవత్సరం ప్రకటించింది.

ఈ మొత్తాన్ని పదేండ్లలో సాలీనా ఒకటిన్నర చొప్పునవంతు వడ్డీ చొప్పున భారతదేశం రూపాయలలో తిరిగి చెల్లించనుంది.

సింకియాంగ్ సరిహద్దులలో చైనా పెరష్యాదాడి?

న్యూయార్క్, అక్టో 8

భారతసరిహద్దుల పొడవునా చైనా దళాలు మోహరింపబడుతున్నప్పటికీ రాజకీయ కారణాలవల్ల తిరిగి ఇండియాపై చైనాదాడి జేసే అవకాశము లేదన్న అమెరికన్ నిపుణుల అభిప్రాయానికి మరో కారణం కూడా కన్పిస్తున్నదనీ - అది ఏమిటి అంటే సింకియాంగ్ సరిహద్దులపై రష్యాచైనాపై ప్రతిచర్య గైకొనే అవకాశం ఉందని పి.టి.ఐ. విలేఖరి సి.రాఘవన్ వ్రాస్తున్నారు.

సైద్ధాంతిక సంఘర్షణ అన్నమునుగులో చైనా-సోవియట్ ప్రభుత్వాలు అధికారస్థాయిలో సంఘర్షించుకొంటున్నాయని భావిస్తున్నారు.

సింకియాంగ్ పొడవునా చైనా పెక్కు మార్లు సరిహద్దు ఉల్లంఘనలు చేసినందుకు సోవియట్ యూనియన్ తగు విధంగా చర్యగైకొనగలదని తెలుస్తున్నది. సింకియాంగ్‌వద్ద రష్యా చైనాను ఎదుర్కోవడం జరిగితే, ఇండియాపై చైనాదాడి చేయడానికి ప్రతిబంధకం కాగలదని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

దీపావళి ముందు అమ్మకం

అపురూపమైన సదవకాశం

గొప్ప తగ్గింపు

అధునాతన డిజైనులు, ఆకర్షణీయమైన రంగులు

అన్ని సందర్భాలలో అలంకరించ దగినవి

ఇప్పుడే వచ్చినవి

జరీ సిల్క్, ఫూంలో పెంగుమారు కటాన్ సిల్క్, ప్రింటెడ్ సిల్క్, పెనారస్ కటాన్, వాటర్ టిషెలెంట్

చీరెలు

ఫ్యాషన్స్

పార్కు లేన్ ఫోన్: 72258 సికింద్రాబాద్ (A.A)

నగరోపాధ్యాయ సంఘ ఎన్నికలు

హైదరాబాద్, అక్టో 8

రాష్ట్రోపాధ్యాయ సంఘ హైదరాబాదు నగరశాఖ అధ్యక్షుని ఎన్నుకొనుటకు గోషామహాల్ ప్రభుత్వహైయర్ సెకండరీ స్కూల్‌లో అక్టోబరు 10న సాయంత్రము 5 గంటలకు ఎన్నికా సమావేశము జరుపగలరు. ఈ సమావేశమున డు సెక్టరువారి ఉపాధ్యాయుల సమస్యలుకూడ చర్చింపబడును.

భవిష్యదుపాధ్యాయ సంఘం

హైదరాబాద్, అక్టో 8

బషీర్‌బాగ్ బి.యెడ్ కాలేజిలో 63-64కు, రాష్ట్రోపాధ్యాయ సంఘమునకన బంధముగా యేర్పడిన భవిదుపాధ్యాయ సంఘం (ఎఫ్.టి.యు) నకు ఈ క్రిందివారు కార్యనిర్వాహక వర్గముగా ఎన్నుకొనబడిరి:

అధ్యక్షుడు శ్రీ ఎం.వి. ఎల్. నరసి హారావు, ఉపాధ్యక్షులాలు; కుమారి సూర్యకాంతం, కార్యదర్శి: శ్రీ ఆర్. చంద్రిమేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి: — కుమారి విజయలక్ష్మి. కోశాధికారి: శ్రీ కె.సి. జార్జి.

7 గురు దక్షిణాఫ్రికాలోని భారతీయుల విచారణ

రిజర్వు బ్యాంకును ఇద్దరు వ్యాపారస్తులు మోసం చేశారన్న నేరంపై

బొంబాయి, అక్టోబరు 8

భారతదేశంలోని ఇద్దరు వ్యాపారస్తులకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాను మోసంచేశారనే ఆరోపణపై దక్షిణాఫ్రికాలోని ఏడుగురు భారతజాతీయుల విచారణ బొంబాయి అడిషనల్ సెషన్స్ జడ్జి పి.సి. కపాడియా కోర్టులో ప్రారంభమైనది.

ఈ ఏడుగురు నిందితులు ఒకరి తర్వాత ఒకరు 1960 మరియు 1961 లో భారతదేశానికి వచ్చి దక్షిణాఫ్రికాను డి బొంబాయికి నాల్గు మోటారు కార్లు తెచ్చారు. ఈ నాల్గు కార్లు వాయిదా పద్ధతి చెల్లింపుమీద దక్షిణాఫ్రికాలో ఖరీదు చేయబడినవి.

డ్రామా ఎడ్యుకేషన్ సొసైటీ

హైద్రాబాదు, అక్టోబరు 8

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి.వి.జి. రాజు మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలరు డా॥ డి.యస్. రెడ్డి డ్రామా ఎజ్యుకేషన్ సొసైటి ప్రధాన పోషకులుగ, ఎక్సయిజ్, మద్యపాన నిషేధశాఖల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షులుగ ఎన్నికయ్యారు.

నాటక కళపట్ల ఉన్నతాభిరుచులను కలిగించడం, ఆధునిక నాటకకళా పద్ధతులలో శిక్షణనివ్వడం, ఉత్తమనాటక ప్రదర్శనలను పోత్సహించడం, విద్యార్థులు ప్రధానముగ శాస్త్రీయ దృక్పథంతో కళాకారులగుటకు దోహదమివ్వడం సొసైటి ఆశయాలు.

సొసైటి కార్యాలయము తాత్కాలికముగ 3-4-663/22, నారాయణగూడా, హైద్రాబాదు- 29లో యేర్పాటుచేయబడినది.

కాశ్మీరులో నాయకుని ఎన్నిక వాయిదా

శ్రీనగర్, అక్టో 8

పార్టీ శాసనసభ విభాగానికినూతన నాయకుని ఎన్నికకై నేషనల్ కాన్ఫరెన్స్ వర్కింగ్ కమిటీ ఒక నిర్ణయానికి రావడంలో తిరిగి విఫలం చెందినది.

నిన్న ఉదయం జరిగిన సమావేశం నుండి బక్షీ గులాం మహ్మద్ వెళ్ళిపోవడంతో సమావేశం తిరిగి వాయిదా పడినది.

బెంగాల్‌కు బియ్యం ఎగుమతిపై ఒరిస్సా ఆంక్ష కొనసాగింపు

భువనేశ్వర్, అక్టోబరు 8

ఒరిస్సా నుండి పశ్చిమ బెంగాల్‌కు బియ్యం, వరి ఎగుమతి పై ఒరిస్సా ప్రభుత్వం గత మే నెలలో విధించిన నిషేధాజ్ఞ ఉపసంహరింపబడలేదనీ, కొనసాగుతూనే ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెల్పారు.

తన నిల్వలనుండి దాదాపు 12 వేలటన్నుల బియ్యం పశ్చిమ బెంగాల్‌కు విడుదల చేయడానికి ఒరిస్సా ప్రభుత్వం అంగీకరించినట్లు కలకత్తా నుండి వెల్వడుతున్న వార్తలు "నిజం కావని" ఆ ప్రతినిధి విలేఖరులకు చెప్పారు, దశలవారీ పద్ధతిపై పశ్చిమ బెంగాల్‌కు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నదనీ, ఇంత వరకూ ఆరు వేల టన్నుల ఎగుమతికి అనుమతి ఇవ్వబడినదని వివరించారు.

శోభకృత్ సం॥ అధిక ఆశ్వయుజ బ॥ సప్తమి ప 1-36 ఆర్ద్రి రా 8-40 ఉ శేష 7-11 వరకు
(శాలివాహన శకము: 17-7-1885)
9-10-1968 బుధ వారము

"అస్థిరేంద్రియ సలిల మయంబుఁ గామరోష చారణ గ్రాహ ప్రదూషితంబు నైన సంసార సాగర మతుల ధైర్య పోత పాతిక నిస్తరింపుము కుమార."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

9 అక్టోబరు 1968

బుధ వారము

చిన్నతరహా పరిశ్రమలు

—(o)—

మన దేశములో చిన్నతరహా పరిశ్రమల రంగమున జరుగుచున్న అభివృద్ధిని గూర్చి జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ అధికారులు ఇటీవల వెల్లడించిన వివరాలు జాగ్రత్తగా గమనించదగినవి. జాతీయ స్థాయిలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికొరకు స్థాపించబడిన యీ కార్పొరేషన్ గడచిన కొద్ది సంవత్సరాల యందు చిన్నతరహా పరిశ్రమల వ్యాప్తికి జరిపిన కృషి యిటీవల కార్పొరేషన్ అధికారులు వెల్లడించిన వివరాలలో సమీక్షించ బడినది. వివిధరకాల చిన్నతరహా పరిశ్రమల యందు ప్రతి సంవత్సరము 1232 కోట్ల రూపాయల విలువగల పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి జరుగుచున్నదని అధికారయుతమైన వివరాల వలన తెలియుచున్నది. ఇప్పటి వరకు ఫ్యాక్టరీ చట్టము క్రింద 36,457 చిన్నతరహా పరిశ్రమలు స్థాపించబడినవని గూడ యీ వివరాల వలన విశదమగుచున్నది; యీ పరిశ్రమలలో 13 లక్షల 37 వేల మందికి ఉద్యోగ అవకాశము ఉన్నది. ఫ్యాక్టరీ చట్టము క్రింద రిజిస్టరు చేయబడని చిన్నతరహా పరిశ్రమలు 64 వేల వరకు కలవని అంచనా వేయబడుచున్నది. దేశములోని వివిధ భాగాల యందు, వేరు వేరు ప్రాంతాల యందు విస్తరించియున్న చిన్నతరహా పరిశ్రమలు ఆహారము చర్మము, కెమికల్స్, కలప, విద్యుచ్ఛక్తి, ముద్రణ మొదలగు విషయాలకు సంబంధించిన రకరకాల వస్తువులను ఉత్పత్తి చేయుచున్నవి.

జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ 1956 లో స్థాపితమైనది; అప్పటినుండి చిన్నతరహా పరిశ్రమలకు యీకార్పొరేషన్ అనేక సౌకర్యాలను కల్పించుచున్నది. ఈ సౌకర్యాలలో ముఖ్యమైనది మెషిన్లు తదితర పరికరాలకు సంబంధించినది. ఇప్పటివరకు 58 కోట్ల రూపాయల విలువగల మెషిన్లు తదితర పరికరాలకొరకు కార్పొరేషనుకు అభ్యర్థనలు అందినవి; యిందులో 39 కోట్ల రూపాయల విలువగల యంత్ర పరికరాలను అందించడానికి కార్పొరేషన్ అంగీకరించినది. జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికొరకు గణనీయమయిన కృషి జరుపుచున్న దనుటలో యెంతమాత్రమును సందేహము లేదు. కాని కార్పొరేషన్ కార్యక్రమాలలోని కొన్ని బలహీనతలపట్ల కార్పొరేషన్ అధికారులు స్వయముగా అసంతృప్తిని ప్రకటించుచున్నారు. చిన్నతరహా పరిశ్రమలను యెక్కువగా గ్రామీణ ప్రాంతాలయందు స్థాపించవలెనన్నది తృతీయపంచవర్ష ప్రణాళిక ఆశయము. అయితే యీ ఆశయానికి వ్యతిరేకముగా, కార్పొరేషన్‌నుండి ఆర్థిక సహాయము పొందినవారు సూటికి యెనుబది మంది పెద్ద పెద్ద పట్టణాలలోనే చిన్నతరహా పరిశ్రమలను నెలకొల్పుట జరుగుచున్నది.

చిన్నతరహా పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలయందు, చిన్న చిన్న పట్టణాల యందు కొత్తవారు నెలకొల్పవలెనని జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ అభిమతము. కాని యిందుకు భిన్నముగా పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలు అనగా యిదివరకే వాణిజ్య రంగములో వేళ్లు దన్నుకొని యున్నవారు చిన్నతరహా పరిశ్రమల కొరకు కార్పొరేషన్ సహాయాన్ని పొందుతున్నారు. కార్పొరేషన్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారము పంజాబ్, మద్రాసు, మహారాష్ట్ర రాష్ట్రాలు తప్పితే మిగతా రాష్ట్రాలు చిన్నతరహా పరిశ్రమలవిషయములో చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించలేదు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము వంటి కొన్నిరాష్ట్రాలు చిన్నతరహా పరిశ్రమల విషయమున చాల వెనుకబడి యున్నవి. ఈ వెనుకబాటుతనానికి కారణము ఆయా రాష్ట్ర ప్రభుత్వాలేనని గూడ కార్పొరేషన్ అధికారులు వెల్లడించినవి. అంధ్రప్రదేశ్ రాష్ట్రము చిన్నతరహా పరిశ్రమల విషయమున శ్రద్ధ వహించవలసి యున్నది. జాతీయ చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ అందించగల సంపూర్ణ సహాయాన్ని సంపాదించి మన రాష్ట్రము చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధి పరచుకొనుట యెంతో అవసరము.

గోధుమకొనుగోలు రష్యాచే బంగారం అమ్మకం

లండన్, అక్టోబరు 8

గత శుక్రవారం యూరోపు మార్కెట్లలో రష్యా బంగారాన్ని అమ్మిన దున ఇచ్చట బంగారం ఔన్సు ధర మూడున్నర పెన్సులు తగ్గింది.

రష్యా 70 మిలియన్ స్టెర్లింగ్‌ల విలువగల బంగారాన్ని గత శుక్రవారము అమ్మింది. అంతకు క్రితము వారాలలో నూరు మిలియన్ స్టెర్లింగ్‌ల విలువగల బంగారాన్ని అమ్మింది ఇదంతా కెనడా ఆస్ట్రేలియాల నుండి గోధుమను కొనడానికై విక్రయించింది.

గద్వాలలో మశూచి నివారణ వారోత్సవం

గద్వాల, అక్టో 8

గద్వాలలో మశూచి నివారణ వారోత్సవం భారీఎత్తున జరిగినది. ఆఖరిరోజు మున్సిపాల్టీ, పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ డి.కె. సత్యారెడ్డి అధ్యక్షత వహిస్తూ ప్రతిఒక్కరు మశూచి నివారణకు సిబ్బందితో సహకరించవలయునని. ఆయన కోరినారు.

హెడ్ మాస్టర్ బేసిక్ ట్రేనింగ్ గద్వాల శ్రీ ఎ. గన్నస్వరూపు మాట్లాడుతూ మశూచి నిర్మూలన కార్యనిర్వాహకులకు ప్రజలు తగురీతి సహకరించుట ముఖ్యమని ఆయన తమ ప్రసంగములో పేర్కొన్నారు.

ఈరోజు భారీఎత్తున డిక్లేరింపుతీశారు. పురముఖ్యవీధులయందు మశూచి నిర్మూలన పోస్టర్లు అతికించబడ్డాయి. మశూచి నిర్మూలనకు సంబంధించిన బుర్రకథ బేసిక్ ట్రేనింగ్ విద్యార్థులు, ప్రభుత్వ బాలిక పాఠశాల రిచే నిర్వహించబడినది. మెడికల్ ఆఫీసర్ తగు శ్రద్ధవహించారు.

గాంధీజయంత్యుత్సవాలు:

జోగిపేట కస్తూరిబా మహిళా మండలి

జోగిపేట కస్తూరిబా మహిళా మండలి గాంధీజయంతి సందర్భములో బాల్వాడి పిల్లలచే పాటలు, కథలు తర్వాత గాంధీతాత జీవితములోని అహింసా ధర్మము, అనుసరించవలసిన మార్గము చెప్పిరి. హరిజన వాడలో కొన్ని గృహములు శుభ్రపరచి ముగ్గులతో అలంకరించి కుల మత ద్వేషము పోవలెనని మహిళా సభ్యులు సూచించిరి. సూత్రయజ్ఞము రాట ములచే చేయబడెను. సాయంత్రము భజన, బుర్రకథ జరిపిరి. మండలి సభ్యులు తదితరులు యీ కార్యక్రమములో పాల్గొనిరి.

మంథెన

స్థానిక ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ప్రభాతఫేరీ తీశారు. జె.బి.ఎస్. మున్నగు పాఠశాలల విద్యార్థులు పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. హైస్కూల్‌లోను, బాలికోన్నత పాఠశాలలోను జండావందనం జరిగింది. ఉన్నత పాఠశాలలో శ్రీ ఎం. రాజన్న గాంధీజీ సందేశాన్ని గూర్చి మాట్లాడారు. సూత్రయజ్ఞపు పోటీ నిర్వహింపబడింది. బాలికా పాఠశాలలో శ్రీమతులు ఎం. ప్రేమలాదేవి, సి. కమలమ్మగారలు మహాత్ముని జీవితాన్ని గూర్చి ప్రసంగించారు.

వర్తక సంఘ ప్రధాన శ్రీదొంతుల వైకుంఠం, సంఘ ఉపాధ్యక్షులు జాతీయ పతాక ఎగురవేశారు. తరువాత శ్రీ వేంకట రాజన్న అవధాని గాంధీజీ జీవితం - ఆదర్శాలను గూర్చి ఉపన్యసించారు. శ్రీ కుక్కడపు బుచ్చిరాజు ప్రసంగం తరువాత తెనీటి విందుతో కార్యక్రమ ముగిసింది. [మా.వి]

పొద్దుటూరు పాఠశాల

ఉదయము 6 గంటలనుండి 7గంటల వరకు జైజై నినాదములతో విద్యార్థులు మరియు గ్రామస్థులచే ప్రభాతఫేరీజరిపి పాఠశాలముందు సమావేశం తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. మల్లారెడ్డి అధ్యక్షతలో జరుపబడెను. అధ్యక్షులు తమ ఉపన్యాసములో గాంధీజీ జీవితగాథను వివరిస్తూ వారి ఆశయములను అనుసరిస్తూ మనము దేశముకొరకు చేయవలసిన సేవను గూర్చి ఉద్బోధించిరి. ఉపాధ్యాయులు బాపూజీ జీవిత చరిత్రను తెలుపుతూ, భావి భారత పౌరులుగా తయారు కాబోయే విద్యార్థులకు మహనీయుల చరితములు మార్గదర్శకములని తమ తమ ఉపన్యాసములలో ప్రకటించిరి. జాతీయ గీతముతో సమావేశము ముగిసెను. 8 గంటల నుండి 12 గంటలవరకు విద్యార్థులను జట్లుగా ఏర్పరచి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో శ్రమదానము వీధుల శుభ్రత మరియు మురికినీరు ఇనుకుటకై శాస్త్రీయ పద్ధతిచే గోతులు త్రవ్వి పూడ్చబడెను. సాయంత్రం 3-30 గంటల నుండి 4 గంటల వరకు ఆటల పోటీలు జరుపబడెను.

సుచేతా కృపలానీ పూర్తి విశ్రాంతి గైకొనవాలని డాక్టర్ల సలహా

అక్కో, అక్టో 8

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీకి మూడు రోజుల క్రితం ఒక ప్రమాదం సంభవించి వెన్నెముక దెబ్బకిన కారణంగా పూర్తి విశ్రాంతి తీసుకోవలసినదిగా డాక్టర్లు ఆమెకు సలహా ఇచ్చారు.

పశ్చిమ బెంగాల్‌లోని కమ్యూనిస్టు డిటెన్యూలు

వచ్చే నెలలో విడుదలవిషయమై పరిశీలన

కలకత్తా, అక్టో 8

డిఫెన్స్ ఆఫ్ ఇండియా నిబంధనల క్రింద నిర్బంధింపబడిన పశ్చిమబెంగాల్‌లోని రాజకీయ ఖైదీలను విడుదలచేసే అంశాన్ని తాము ఇప్పుడు పరిశీలించుటకు సిద్ధంగాలేమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పి. సి. సేన్ నిన్న కమ్యూనిస్టుల ప్రతినిధివర్గానికి తెలిపారు.

దేశ రాజకీయ పరిస్థితి బాగుపడిన వారి కేసులు నవంబర్‌లో పరిశీలింపబడుతాయన్నారు.

పాలనా లోపాలు ఆమోదించడమే నిజమైన గాంధీజం

సరూరునగర్ సభలో జిల్లాపరిషత్ చైర్మెన్ శ్రీ భోజిరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాదు, అక్టోబరు 8

గాంధీజయంతి సందర్భంగా సరూర్ నగర్‌లో ఏర్పాటైన గోష్ఠియందు హాయిదరాబాదు జిల్లా పరిషద్ చెయిర్మన్ శ్రీ భోజిరెడ్డి ప్రసంగించుచు, ప్రభుత్వపాలనలో ప్రజలు చూపుచున్న లోపాలను గుర్తించి, తదనుగుణ్యముగా పాలన అభివృద్ధి పొందితేనే అట్టి పాలన గాంధీతత్వమున కనుగుణ్యముగ ఉండగలదని ఉద్ఘాటించారు.

కమ్యూనిటీ డెవలప్‌మెంటు కార్యక్రమాల్లో వైఫల్యాలు, ప్రాతిపదిక విద్యా నిర్వహణ లోపాలు, పాలకులలో అవినీతిని శ్రీ భోజిరెడ్డి ఉదహరించుచూ. బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో సిబ్బంది, సామగ్రి కొరతలతో "ఎలెక్ట్రిఫికేషన్" నిర్వహింపబడటం ఆత్మవంచన యని వ్యాఖ్యానించారు.

మహాత్మాగాంధియే, నేడు జీవించియుంటే యిట్టి తీవ్రలోపాలను బహిరంగంగా ఒప్పుకొనుటయే కాక పరిస్థితుల కనుగుణ్యమైన మార్పులను కూడ ప్రవేశపెట్టి యుండే వారని వ్యాఖ్యానించారు.

గాంధీజీ ఆశించిన రామరాజ్యం సిద్ధించాలంటే పరిపాలకులలో గాంధీ తత్వం అవసరమనియ ప్రజాశ్రేయస్సు ధ్యేయమై ఉండే పంథాలో పాలనా జాప్య నిర్మూలనం, దక్షత అధికారులు అలవరచు కోవాలని ఉద్బోధించారు.

మాధ్యమిక పాఠశాలలో బహిరంగ సభ

సరూర్ నగర్ జిల్లా పరిషద్ మాధ్యమిక పాఠశాలలో జరిగిన బహిరంగ సభకు కూడ శ్రీ భోజిరెడ్డి అధ్యక్షత వహించారు. సర్పంచ్ శ్రీ కామేశ్వరరావు స్వాగతం తెలిపారు.

ప్లానింగ్ పంచాయత్‌రాజ్ శాఖలో యూత్ "ప్రోగ్రామ్స్" డైరెక్టర్ శ్రీ డి. ఎల్. ఆనందరావు, లెజిస్లేటివ్ అసెంబ్లీలో ట్రాన్సులేషన్ బ్యూరో చీఫ్ శ్రీ ఆర్. ఎస్. శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కేసరి హనుమాన్, శ్రీ కె. రామారావు సభయందు ప్రసంగించుచు సంఘములో ఔన్నత్యము ద్వారానే రాజకీయ ఔన్నత్యము సమకూరగలదని వక్కాణించారు.

సభానంతరం "ఇన్‌ఫార్మల్ గాంధియన్ ఎజ్యుకేషన్ థీర్థికపై" గోష్ఠి జరిగినది. శ్రీ ఆనందరావు అధ్యక్షత వహించారు. శ్రీ భోజిరెడ్డి గోష్ఠిని ప్రారంభించారు.

ఎజ్యుకేషన్ రిసర్చు సొసైటి కార్యదర్శి డాక్టరు వి. రుక్మారావు, హాయత్‌నగర్ బి. డి. ఓ శ్రీ నిరంజన్ లాల్, శ్రీ పాల్, శ్రీ శర్మ, శ్రీ సి. ఎస్. సుబ్బారావు, శ్రీ రామారావు తమ ప్రసంగాలలో గాంధీజీ మహత్తరశక్తి నయీతాలిం ద్వారా విదితమవుతుందని వివరించారు.

ప్రాతిపదిక విద్యా విజయానికి ఆదర్శవంతులయిన ఉపాధ్యాయులు, గాంధీజీమను గ్రహించే వివేకులయిన ప్రజా ప్రతినిధులు అవసరమని వెల్లడించారు.

శ్రీ భోజిరెడ్డి తమ ఉపన్యాసంలో ప్రస్తుతము భారతదేశమును పాలించుచున్న అధినేతలు గాంధీజీచే శిక్షణ పొందిన వారగుటచే ప్రజా స్వామ్య సౌష్ఠవమునకు తగు పునాదులు కల్పింపబడినవనియు, అనేక త్యాగాలు చేసి స్వాతంత్ర్యము సిద్ధించుటకు ఈ నాయకులు గడించిన అనుభవమే నేటి చైనా దురాక్రమణ ద్వారా ఏర్పడిన విపత్కర పరిస్థితినుండి తప్పించుటకు తోడ్పడినదని శ్రీ భోజిరెడ్డి ప్రకటించారు.

శ్రీ కేసరి హనుమాన్ కృతజ్ఞతాభివందనములు తెలిపారు. గాంధీజయంతి సందర్భంలో సరూరునగర్ లో యూత్ క్లబ్ యాజమాన్యాన వెయిట్ లిఫ్టింగ్, కమ్యూనిటి విందులు ఏర్పాటు చేయబడినవి.

హైతీలో తుఫానుకు 4 వేలమంది బలి

న్యూయార్కు, అక్టో 8

హైతీలో ప్రచండమైన తుఫాను సంభవించి నాలుగువేల మంది ప్రజలు మరణించారని తెలుస్తున్నది.

కొడిప్యాకలో గొర్రెల దొంగతనం

[గోలకొండ పత్రిక విలేఖరి]

జోగిపేట, అక్టోబర్ 8

అందోలు తాలూకా పాపన్న పేట సమీపములోకున్న కొడిప్యాక గ్రామములో ఇటీవల గొర్రెల దొంగతనం జరిగినది. గొర్రెల కాపరులు పాపన్న పేట పోలీసులకు తెలుపుకోగ పాపన్న పేట పోలీసు బెక్కాలు గ్రామానికి చెందిన కసాయిని బెక్కాలు సమీపములో నున్న కాసింగడ్డ లంబాడీలను పట్టుకున్నట్లు, మరికొందరి లంబాడీలు పారిపోగ వారిని పట్టుకోవటానికి ప్రయత్నాలు జరుపుచున్నారు.

బషీర్‌బాగ్ బి. యెడ్. కాలేజీ

అక్టోబరు 2 న బషీర్‌బాగ్ బి.యెడ్. కళాశాలలో గాంధి జయంతి సముచితంగా జరుపబడినది. 30 మంది విద్యార్థినులు, 60 మంది విద్యార్థులు పరిసర ప్రాంతములో నున్న గుడిసెల ప్రాంతములో పారిశుద్ధ్య కార్యక్రమము నిర్వహించిరి.

పిల్లల తలవెంట్రుకలను శుభ్రము చేసి రువ్వి హెయిర్‌పిన్స్ దువ్వెనలను యిచ్చిరి. మిఠాయిని పంచిరి. కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీమతి టి. యం. యాజ్దాని మహాత్ముని లైఫ్ టైమ్ చిత్రాన్ని ఆవిష్కరించారు.

అనంతరము జరిగిన సభకు మారి నాగలక్ష్మి ప్రార్థనతో ప్రారంభమయ్యెను. భగవద్గీత నుండి శ్రీమతి ఊర్మిళ వాఘేలా, ఖురాను నుండి శ్రీ ఖాజా ఓమర్, బైబిల్ నుండి శ్రీ పాక్యరాజ్. జొరాస్తా అవెస్తా నుండి శ్రీమతి బారియ పఠనము చేసిరి.

శ్రీమతి శైలబాల, శ్రీ ఎస్ కృష్ణమూర్తి గాంధీజీసందేశముపై ప్రత్యేక పద్యములను చదివిరి: ఉపాధ్యాయ విద్యార్థులు శ్రీ రాఘవేందర్ పెల్లి, శ్రీ సి. భూపయ్య, శ్రీ కె. దాగోజి రావు, శ్రీ రాజేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వరరావు గాంధీజీ జీవితవిశేషములపై ప్రసంగిరి.

ఉపన్యాసకులు శ్రీ వెంకటసుబ్బన్న శ్రీ వామన్ రావు అంజుట్టి, శ్రీ కర్మ నయీ తాలిం విద్యాతత్వముపై ప్రసంగించిరి. కార్యక్రమము కుమారి నాగలక్ష్మి, కుమారి సరోజ్ మాహా రామధూన్ నిర్వహణ, బి. యెడ్. విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. రామనాథం కృతజ్ఞతాభివందనములతో ముగిసినది.

టోకియోలో చైనా ప్రతినిధిమాయం

టోకియో, అక్టోబర్ 8

ఇక్కడ పర్యటిస్తున్న చైనా పారిశ్రామికప్రతినిధివర్గంలోని ఒకసభ్యుడు టోకియోలో కన్పడటంలేదని జపాన్-చైనా వ్యాపారాభివృద్ధి సంఘము పేర్కొన్నది.

జాడతెలియకుండాపోయినఈవ్యక్తి రష్యా రాయబారి కార్యాలయంలో ఆశ్రయం పొందాడన్న వార్తలపయి వ్యాఖ్యానించడానికి ఈసంఘం నిరాకరించింది. రష్యా రాయబార కార్యాలయాధికారి ఒకరు అవార్త గురించి తన కేమీ తెలియదన్నారు. సెప్టెంబరు 6 వ తేదీన ఎనిమిదిమంది సభ్యులతోకూడిన ఈ ప్రతినిధివర్గము జపాన్‌కు వచ్చినది.

సంఘ వ్యతిరేక శక్తుల కార్యకలాపాల విచారణకు కమిటీ

ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

హైద్రాబాద్, అక్టో 8

రాజధానిలోని సంఘ వ్యతిరేక శక్తుల కార్యకలాపాలను చర్చించడానికి శ్రీ సాత్వార్ ఖాన్ అధ్యక్షతన ఆదివారంనాడు పౌరుల సంఘం సమావేశమైనది. ఈ సందర్భంలో శ్రీయుతులు అబ్దుల్ ఖాదర్, సుక్‌దేవ్, రాజారాం, కె. వీరప్ప, దేవయ్య, డాక్టరు విసోల్కర్ ప్రసంగించారు.

సంఘ వ్యతిరేక శక్తుల కార్యకలాపాలపై విచారణ జరిపి వాటిని నిరోధించడానికి తగు చర్యలు సూచించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈసమావేశం తీర్మానం చేసింది.

ఐ.ఎల్.టి.డి. సంఘానికిముఖ్యమంత్రిహామీ

హైద్రాబాద్, అక్టోబర్ 8

ఆంధ్రప్రదేశ్ ఎల్.టి.డి వర్కర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె.ఎల్. నరసింహం. ఉపాధ్యక్షుడు శ్రీ జె సత్యనారాయణ ముఖ్యమంత్రి సంజీవరెడ్డిని నేడు కలుసుకున్నారు.

ఐ.ఎల్.టి.డి.లో భారీఎత్తున పనివారలను తొలగించి, డిపోలను మూసివేసిన సమస్యపై ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు. దాదాపు 8 వేలమంది ఉద్యోగులు పనిచేసే 8 డిపోలను మూసివేయనున్నట్లు ఎ.ఎల్.టి.డి. మేనేజిమెంటు నోటీసులు ఇచ్చినదనీ, మరో 700 మంది క్లర్కులను తొలగించనున్నట్లు తెలియస్తున్నారనీ ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఈ విషయమై జోక్యం కలిగించుకొని భారీఎత్తున ఉద్యోగులను తొలగించకుండా చూడాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. తాను ఈ విషయాన్ని పరిశీలించి తగుచర్య గైకొంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

పసిపిల్లలకు ఎక్కువగా సోకే "అమ్మవారు" వ్యాధికిగాను అమెరికాలో రెండు రకాల కొత్త రకం ఇంజెక్షన్‌లు తయారు చేశారు.

పంచాయతీ చట్టానికి సవరణలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించగలదని మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వెల్లడి

తిరుపతి, అక్టోబరు 8

పంచాయత్ చట్టం అమలో ప్రభుత్వం గిడిపిస్తున్న అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం కొన్ని సవరణల ఆ చట్టానికి తేదలుస్తున్నాదని ప్లానింగుపంచాయత్ రాజ్ మంత్రి డా॥ చెన్నారెడ్డి నిన్న ఇక్కడ తెలిపారు.

ఇక్కడ వీరు పంచాయత్‌రాజ్ నిర్వాహకుల ప్రాంతీయ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. పంచాయత్ సమితులకు ఇక ముందు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికల జరిపించే ఏర్పాట్ల చేస్తామన్నారు. పంచాయత్ సమితులకు పోటీ లేకుండా ఎన్నికలు జరుగడం వాంఛనీయమని ప్రభుత్వము ఆ విధంగా ఎన్నికలు జరిగిన సమితులకు బహుమతుల ఇవ్వగలదన్నారు. చిన్న ప్రాంతాలలో గూడా చాలా సమితులున్నాయని ఆ విధ గాకుండా సమితుల క్రింది ప్రాంతాలు విస్తరించ తగునని ప్లానింగ్ మంత్రి అభిప్రాయపడినారు.

తొలుత పంచాయత్‌రాజ్ కార్యదర్శి ఎ. కృష్ణస్వామి అయ్యంగార్ పంచాయత్ రాజ్ చట్టం అమలులో గల ఇబ్బందుల వివరించారు.

11 వేలమంది కార్మికుల సమ్మె

సికింద్రాబాద్, అక్టో 8

పెకు, మరి భారతీయులతో కూడుకున్న బ్రిటిష్ నౌకాస్థావరానికి చెందిన 11వేలమంది కార్మికులకు పైగా పని స్థితిగతుల మెరుగుపర్చాలనీ, పదవీ విరమణ సౌకర్యాలు కలిగించాలనీ కోరుతూ నిన్న సమ్మె చేశారు.

ఈ సమ్మె ప్రభావం బాగాపడిందని నౌకాస్థావర కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి అన్నారు.

కాన్పూర్‌లో విద్యుచ్ఛక్తి బంద్

లక్షమంది కార్మికులకు పనిసష్టం

కాన్పూర్, అక్టో 8

కాన్పూర్ విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థవారు నిన్నటినుండి విద్యుచ్ఛక్తి సరఫరానుఆపివేయడంవల్ల కర్మాగార పరిశ్రమలు మూతపడినవి. ఉత్పత్తి స్తంభించిపోయిన ఈపరిశ్రమలు టెక్స్‌టైల్ జనపనార మిల్లులు, చర్మసామగ్రి ఉత్పత్తిసంస్థలు, ఉన్నిరయాన్ మిల్లులు, ఇనుప సామానుల తయారీ సంస్థలు, ఇతరకాకవిద్యుచ్ఛక్తి లేమివల్ల దాదాపు నాల్గువందల చిన్నతరహా సంస్థలు పనిని ఆపివేశాయి. ఈ సంస్థలలోని లక్షమంది కార్మికులకు నిరుద్యోగం ఏర్పడింది.

మధ్య బొంబాయిలో అగ్ని ప్రమాదం

బొంబాయి, అక్టో 8

నేటి ఉదయం సర్వోదయ మిల్సు కాంపౌండులో అగ్నిప్రమాదం జరిగి ఒక ప్రతి నూలు ఫ్యాక్టరీ ఒక స్టేషనరీ తయారు చేసే కంపెనీ కాలిపోయినవి. సెంట్రల్ బొంబాయిలోని ఈ కాంపౌండులో 75 చిన్నతరహా పారిశ్రామిక సంస్థలు ఉన్నవి.

ఈ మంటలందు ప్రత్తి బేళ్ళు ఎక్సర్ సైజు కాపీలు, ప్రింటింగ్ ఇంకు కొన్ని కెమికల్స్ పూర్తిగా ధ్వంసమైనవి.

ఈ ప్రమాదకారణం ఇంకా తెలియరాలేదు.

వియత్నాంలో క్లిష్ట పరిస్థితి పరిశీలనకు సమితికి ఆహ్వానం

దక్షిణవియత్నాం, అక్టో 8

తన రాజకీయ, మత సంబంధమైన క్లిష్టపరిస్థితిని పరిశీలించడానికి ఒకప్రతినిధివర్గాన్ని పంపవలసిందిగా ఐక్యరాజ్య సమితిని దక్షిణ వియత్నాం ఆహ్వానించినది.

హాండురాస్ సైనిక విప్లవంలో జరిగిన నష్టాలు

సాన్‌జోసె, అక్టోబర్ 8

గత గురువారం హాండురాస్‌లో జరిగిన సైనిక విప్లవం సందర్భముగా జరిగిన ఘర్షణలో 500 మంది కైదీలు మరణించారని పదవీభ్రష్టం చేయబడిన అధ్యక్షుడు రామెన్ విల్లెడా తెలిపాడు. సైన్యం మరియు సివిల్

జోగిపేట ఉన్ని పారిశ్రామిక సహకార సంఘ మహాసభ

(గోలకొండ పత్రిక విలేఖరి)
జోగిపేట, అక్టో 7

జోగిపేటఉన్ని పారిశ్రామిక సప్తమ మహాసభ ఇటీవల మాణిక్యప్రభు దేవాలయ ఆవరణలో జరిగినది. ఈ మహాసభను కేంద్రసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ దర్గ దుర్గయ్య ప్రారంభోత్సవము జరిపిరి. మహాసభకు సంఘ అధ్యక్షులు శ్రీ పి. బాలయ్య అధ్యక్షత వహించిరి. ఈ సమావేశమునకు శ్రీ దర్గ దుర్గయ్య కేంద్ర సంఘ మాజీ అధ్యక్షులు పురస్కారక సంఘ అధ్యక్షులు శ్రీ కె. లి. గారెడ్డి, మాజీఎం.ఎల్.ఏ. శ్రీ లక్ష్మణయ్య జిల్లాపశువైద్యశాఖాధికారి, వెటర్నరీ డాక్టరు పశువైద్యశాల యిన్‌స్పెక్టరు ఆర్య సమాజము మంత్రి శ్రీ సంగమేశ్వర్, సంగమ్ మాజీ సంఘ కార్యదర్శి శ్రీ బుడారు గాలయ్య, సంఘ అధ్యక్షులు శ్రీ పి. బాలయ్య, సంఘ కార్యదర్శి బి. లక్ష్మణ ప్రసాదు తదితరులు ప్రసంగిస్తూ సహకార సంఘముల ప్రాముఖ్యమును గూర్చి శాస్త్రీయ పద్ధతుల ద్వారా గుడ్డలను తయారు చేయాలని సం॥ సంఘమువలన పారిశ్రామికులకు కలుగు లాభముల గురించి పరికరాల ద్వారా మన పనిని ముందుకు తీసుకపోవటము గురించి ఆత్యయిక పరిస్థితి కారణముగా ప్రభుత్వసహాయముఅగిన మనము చేయవలసిన కర్తవ్యమునువివరించిరి.

విద్యలేక హీనస్థితిలో యున్నాము, విద్య నేర్చి ముందుకు రావాలని తెలిపిరి. తీర్మానములు: ఉన్ని పరిశ్రమ ఉన్ని అందక దినదినము క్షీణిస్తున్నది. గొర్రెలు అభివృద్ధి అందినవాడే పరిశ్రమ అభివృద్ధిపొందును. గొర్రెలుఅభివృద్ధి ముఖ్యస్థగహేలాయుధములు అవసరం కావున శాసన ప్రకారం నూటికి 10 ఎకరముల భూమిని పశువుల మేతకు పక్రమమైన పద్ధతులలో జరుగునట్లు చేయగలరని కోరుచుతీర్మానించనైనది.

దొంగతనాలు

గొర్రెల కాపరులు లడపులలోపండుటకు ఆటంకోళన పెంచుచున్నారు. రాత్రి వేళలలో గొర్రెల గుంపుల పడి గొర్రెలను యెత్తుక పోవటమే గాక కాపరులను నానా దెబ్బలు కొట్టుచున్నారు. కావున గొర్రెల కాపరులకు ప్రభుత్వం ఉచితంగా తుపాకులు సప్లయి చేయాలని కోరుతూ తీర్మానించిరి.

కొన్ని పంచాయతీలలో పన్నులను హెచ్చించుటముతో కాపరులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున గొర్రెకు పదినయా పైసల ప్రకారం తీసుకోవాలని తీర్మానించనయినది.

నేటి పద్ధతిలో వస్త్రాలు తయారు చేయుటకు నూతన పరికరాలుఅవసరం కావున ప్రభుత్వము పరికరాలను సహాయము చేయుటకు తీర్మానించిరి. ఉన్ని పారిశ్రామికులు చాలచెనుకబడియున్నారు. వీరికిఉచితవిద్య, భోజన వసతి కల్పించాలని కోరుతూ తీర్మానించిరి. రిబేటు తగ్గించినందుకు తీవ్ర నష్టము కల్గుచున్నది. కావున అదే 19 న. పైసా రిబేటు యిచ్చి సహాయపడాలని తీర్మానించిరి. పైనా దండయాత్రను, పైనా మూకలను తరిమికొట్టుటకు అధిక ఉత్పత్తిని పెంపొందించుటకు తీర్మానము గానించిరి.

ఏకగ్రీవ ఎన్నికలు

అధ్యక్షులు: ఐసానిపేట బాలయ్య, ఉపాధ్యక్షులు: బి. లక్ష్మణ్ ప్రసాద్, కార్యదర్శి: చింతం లక్ష్మయ్య, కోశాధిపతి: పూసమల్ల య్య, సభ్యులు: బడ్డ నరసయ్య, సభ్యులు: విఠల్ పంతులు, సభ్యులు: కొర్పోలు బాగయ్య, సభ్యులు: ఎర్రంకలదుర్గయ్య, సభ్యులు: గొర్రెంకల కిష్టయ్య.

పంచాయతీ రాజ్ అమలుకు ప్రజలు సహకరించాలి

వ్యవసాయాభివృద్ధికి సర్వవిధాలా కృషి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఎడ్‌పల్లిలో డాక్టర్ చెన్నారెడ్డి ఉద్ఘాటన

(గోలకొండపత్రిక విలేఖరి)
నిజామాబాద్, అక్టోబరు 8

అధికార అనధికారుల మధ్య పరస్పర సంబంధము ఉండవలయుననీ, పంచాయత్ రాజ్ పథకము అమలులో ప్రజలు తగు రీతిలో సహకరించి లాభాలు పొందవలయుననీ, ప్రభుత్వము వ్యవసాయాభివృద్ధికి అన్ని విధముల సహకరించుటకు సిద్ధముగా ఉన్నదనీ, నిజామాబాద్ జిల్లాలో పంచదార ఫ్యాక్టరీ అవసరమున్న స్థాపించుటకు ఆలోచించగలదనీ ఈనెల 4 వ తేదీ ఎడ్‌పల్లి పంచాయత్ సమితి కార్యాలయ భవనమునకు శంకుస్థాపనచేస్తూ ప్రణాళికాశాఖమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు.

పంచాయత్ భవనములను మహిళలు కార్యక్రమాలకు వాడుకోవలయుననీ ఆయన సలహా ఇచ్చారు. 8 కోట్ల రూపాయలు విలువగల ఎరువులను నిలువఉంచినదనీ. ప్రజలు సహకరించిననాడే పంచాయత్ రాజ్ జయప్రదము కాగలదనీ, వచ్చే ఏప్రిల్‌లో పంచాయత్ కమిటీల ఎన్నికలు కాగలవనీ ఆయన పేర్కొన్నారు.

సమితి అధ్యక్షులు శ్రీ రేణుకదాసు స్వాగతమిస్తూ ఈ సమితిలో 22 గ్రామాలయందు ప్యాకేజ్ కార్యక్రమం నిర్వహించబడినదనీ, సమితి కార్యకలాపాలు బాగుగా సాగిపోవుచున్నవనీ వెల్లడించారు.

యం. ఎల్. ఎ. డా॥ కె. వి. రెడ్డి, శ్రీమతి కమలకృష్ణారెడ్డి, శ్రీమతి మాణిక్యమ్మలు కూడా ఉపన్యసించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి సమావేశమునకు అధ్యక్షత వహించుచూ డా॥ చెన్నారెడ్డి స్వాతంత్ర్య సమరములో చేసిన సేవను కొనియాడిరి.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు కృతజ్ఞతా వందనములతో సభ ముగిసినది.

ఖానాపూర్‌లో గ్రీన్ బ్యాంక్ పునరుద్ధరణ

ఈమధ్య ఖానాపూర్‌లో నవ్విపేట పంచాయత్ సమితి ఉపాధ్యక్షులు శ్రీ భీమ్‌రావు అధ్యక్షతన గ్రామ ప్రజలు సమావేశమైన బ్యాంక్ పునరుద్ధరణకు నిర్ణయించడమైనది.

నవ్విపేట సమితి సహకార విస్తీర్ణ అధికారి శ్రీ వెంకటరెడ్డి ఈ బ్యాంకును ప్రారంభోత్సవము చేశారు. ఈ బ్యాంకు 15 సంవత్సరములనుంచి కుంటుబడినది. తీవ్ర ప్రజలకు ఐదుపుట్ల ధాన్యం కూడ ఇవ్వబడినది. తదుపరి ఈ దిగువ కార్యనిర్వాహకవర్గము ఎన్నుకోబడినది. అధ్యక్షులు శ్రీ పి బుచ్చారెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీయం. సీతారాంగుప్త, డైరెక్టర్లుగా శ్రీయుతులు పిట్టల అబ్బన్న, చిన్నఅబ్బు సాయన్న, బింగి గంగయ్య ఎన్నుకోబడినారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీ పి. బుచ్చారెడ్డి కృతజ్ఞతలు తెల్పారు.

ఆర్మూరు సిల్క్ సహకార సంఘ ఎన్నికలు

ఈ మధ్య ఆర్మూరులో సిల్క్ సహకార సంఘ ఎన్నికలు శ్రీ బారడదత్రి అధ్యక్షతన ఈ దిగువ కార్యనిర్వాహకవర్గము ఎన్నుకోబడినది. అధ్యక్షులు శ్రీ వైద్యలింగోజ రాజేశ్వర్, కార్యదర్శి శ్రీ కర్తన్ బాపు, కోశాధికారి శ్రీ దోండెకు బీర్ పోతన్న, సభ్యులుగా శ్రీయుతులు గిర్మాజిరాములు, దొండే రింగ్ రింగ్ నర్సింగ్‌సా, జుగ్యేబాపుసా, దొండే లింగుసా, గుజరాతి గోపాల్, బొబడేగంగారాం.

నూత్‌పల్లి హైస్కూల్లో ఉపాధ్యాయుల కొరత

ఆర్మూరు తాలూకాలోని నూత్‌పల్లి గ్రామంలో ఉపాధ్యాయుల కొరత ఉన్నదనీ, గత సంవత్సరము సరిగా ఉపాధ్యాయులు లేక యస్. ఎస్. సి. లో మొత్తం విద్యార్థులు పరీక్షలు తప్పిపోయారనీ, ఈ సంవత్సరము కొరతను తీర్చగలరనీ సర్‌పంచ్ గంగారెడ్డి ప్రభుత్వమునకు, జిల్లా పరిషత్తునకు విజ్ఞప్తి చేస్తున్నారు.

అర్మూరు తాలూకాలోని న్వానంది సర్‌పంచ్ లింబయ్య పయిన 30 మంది దాడి జరిపి కొట్టినట్లు తెల్సినది.

సర్‌పంచ్ లింబయ్యను అర్మూరు ఆసుపత్రిలో చేర్చినారు. కింగల్ పోలీసు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిజామాబాద్‌లో వన్యమృగ వారం

నిజామాబాద్‌లో వన్య మృగ వారవోత్సవం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంత రెడ్డి అధ్యక్షతన టౌన్‌హాలులో బహిరంగసభ జరిగింది. ఈ సమావేశములో జిల్లాకలెక్టర్ శ్రీ నట్‌రాజన్, మున్సిపాల్టీ అధ్యక్షులు శ్రీ కె వి. గంగాధర్, పారెస్టు కన్జర్‌వేటర్ శ్రీ రామకృష్ణా వన్య మృగాల వార ప్రాముఖ్యత గురించి ఉపన్యసిస్తూ, జంతువుల సంరక్షణకు తగు శ్రద్ధ అవసరమని ఉపన్యసించారు. శ్రీమతి గీత నట్‌రాజన్ బహుమతులు పంచిపెట్టినారు.

కామారెడ్డిలో మశూచిక నివారణ వారం

కామారెడ్డిలో మశూచి నివారణ వారోత్సవం భారీఎత్తున జరిగినది. ప్రాథమికతరగతులకు చెందిన విద్యార్థులతో మశూచి నివారణ వారోత్సవమునకు సంబంధించిపోస్టర్లనుపట్టుకొని. మశూచిని నిర్మూలించాలని నినాదులుచేస్తూ వీధులయందు ఊరేగింపు తీయబడింది.

మున్సిపల్ ఆవరణలో గొప్ప బహిరంగసభ జరిగినది. ఈసమావేశమునకు మెడికల్ ఆఫీసర్ అధ్యక్షత వహించినారు. కేంద్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మినర్సయ్య మశూచి నిర్మూలనకు ప్రజల తగుశ్రద్ధ అవసరమనీ, యీవ్యాధి నిర్మూలన గురించి వివరంగా విపులీకరించినారు. మున్సిపాల్టీ వారు బాలురకు మిఠాయి పంచిపెట్టారు.

ప్రయాణీకుల బస్సు అటకాయించి దోపిడీ

రు. 5 వేలకుపైగా దొంగల కైవశం

బొరంగాబాద్, అక్టో 8

ఇక్కడికి 40 మైళ్ళ దూరాన కన్నాడ్ నుండి పస్సోరికి వెళ్తున్న రాష్ట్రరవాణాబస్సును తొమ్మిదిమంది దోపిడి దొంగలుఅటకాయించి,ప్రయాణీకుల ఆస్థిపాస్తులను లూటీ చేశారు. బట్టలు, ఇతర వస్తువులు కాకుండానే, దాదాపు ఐదువేల రూపాయలు కాజేశారు. ఈ దొంగలు ముసుగు ధరించి, లాఠీలు, కత్తులు, కటార్లతో వచ్చారని తెలుస్తున్నది.

ఈ బస్సులో ప్రయాణము చేస్తున్న ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తమతోటి టీచర్లకు జీతాలు పంపిణీ చేయడానికిగాను మూడు వేల రూపాయల రొక్కం వెంటతీసువెళ్తున్నట్లుపేర్కొనబడినది. అంతేకాకుండా ఈ దోపిడీ దొంగలు బస్సు కండక్టరు వద్దనుండి 160 రూపాయలు కైవశం చేసుకున్నారు.

పోలీసులు ఈసంఘటనపైదర్యాప్తు జరుపుతున్నారు.

వరంగల్‌లో కాంగ్రెస్ సేవాదళ పాదయాత్ర

వరంగల్, అక్టోబరు 8

అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ 40 సంవత్సరముల వార్షికోత్సవ సందర్భములో రెండవ అక్టోబర్ మహాత్మాగాంధి జన్మదిన సందర్భమున మంత్రి మీర్ అహమ్మద్ అలిఖాన్‌చే గాంధిపార్కు హనుమకొండలోఝుండావందనము గావించబడినది. శ్రీ వి. వెంకటరెడ్డి (జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు) అఖండ జ్యోతిని వెలిగించి పాదయాత్రను ప్రారంభించిరి. గాంధిపార్కు నుండి బయలుదేరిన పాదయాత్ర మెయిన్‌రోడ్డుల ద్వారా ఏమైళ్ళ పాదయాత్రతో శ్రీ కొమురవెల్లి కాశయ్య మార్కండయా గారి తోట లో ప్రవేశించి శ్రీ పి. ఉమారెడ్డి పురపాలక సంఘ అధ్యక్షుల అధ్యక్షతన బహిరంగ సమావేశము జరిగెను. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. చొక్కారావు సమావేశమును ప్రారంభించిరి.

తమ సందేశములో అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ 40వ వార్షికోత్సవమును ప్రతి రాష్ట్రాలు మూలలలో చాటింప చేయుటకై జ్యోతిని వెలిగించుకొని కాంగ్రెస్ స్వయం సేవకులు సైకిళ్ళమీద ర్యాలిచేస్తు జనపరిలో అఖిలభారత కాంగ్రెస్ మహాసభ సందర్భములో చేరనున్న విశిష్టతను తెలియపరుస్తూ కాంగ్రెస్ సేవాదళ కార్యకలాపాలలో ముఖ రాజకీయాలను ఉపయోగించక సేవా భావమును పురస్కరింపచేస్తు స్వయం సేవకుల అభివృద్ధికై పాటుపడ వలసినదిగా కోరిరి.

ప్రాంతీయ కమేటి అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారికాంగ్రెస్ స్వయం సేవకదళము అభివృద్ధి కావాలంటే క్రమశిక్షణాయుతమైన కార్యక్రమాలే కాకుండ వాండ్లకు కావలసిన యూనిఫారములు మరియు తదితర యుపయోగకరమైన వస్తువులను అందజేసినప్పుడే దానికి ప్రాముఖ్యత కలదని నుడివిరి.

శ్రీమీర్ అహమ్మద్ అలిఖాన్ సందేశములో పూజ్య బాపూజీ ఆదేశాలను తెలియపరుస్తు దేశ స్వాతంత్ర్యమునకు ప్రతి యువకుని మేలుకొలిపి స్వాతంత్ర సమరములో దూకించినట్లుగా ప్రస్తుతము దేశక్లిష్ట పరిస్థితిలో ప్రతి పౌరుడు దేశరక్షణకై స్వయం శిక్షణను అలవరచుకొని భారత ప్రియతమ నాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పిలుపు నందుకొనుటకు సిద్ధముగా నుండగలందులకై ఉపదేశించిరి.

స్థానిక యం. పి. శ్రీ భాకరలీ మీర్జా పాదయాత్ర విశిష్టతను వివరిస్తూ మరియు పూజ్య బాపూజి జన్మదిన సందర్భమునకై శుభాకాంక్షలు అందజేసిరి. శ్రీ వి. వెంకటరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుచూ గ్రూప్ రాజకీయాలను దూరము చేయాలని చెప్పే మాటలను అమలు పరచినప్పుడేదానికి విలువగలదని తెలియజేస్తూ చాలా శ్రమ పాదయాత్ర కార్యక్రమాలలో పాల్గొనిన ప్రముఖులకు పౌరులకు మరియు కార్య నిర్వహణ గావించిన ప్రదేశ సేవాదళ ఆర్గనైజర్ శ్రీ. యం. సత్యనారాయణకు జిల్లాకాంగ్రెస్ ఆర్గనైజర్ శ్రీ నరిమేటి విరేశంకు మరియు స్వయం సేవక బృందము తదితరులకు ధన్యవాదములు తెలిపిరి.

శ్రీ. పి. ధర్మారెడ్డి జిల్లా పరిషత్ చెర్మన్ తమ సందేశములో సేవాదళ స్వయం సేవకుల క్రమశిక్షణా యుతమైన కార్యక్రమాలను పొగడుచూ ప్రశంసనీయమైన సేవలు చేసిన స్వయం సేవకులకు బహుమతి ప్రదానము గావించిరి. సమావేశ అధ్యక్షులవారి సందేశానంతరము రాష్ట్రీయగీతము దేశ గౌరవమైన నినాదములతో సమావేశము ముగిసెను.

(జిల్లాకాంగ్రెస్ సేవాదళముచే నిర్వహించబడిన) పాదయాత్రలో పాల్గొనిన ప్రముఖులలో శ్రీ మీర్ అహమ్మద్ అలిఖాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమేటి కార్యదర్శి శ్రీ. జి. చొక్కారావు ప్రాంతీయ కమేటిఅధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచార్యులు, జిల్లాపరిషత్ చెర్మన్ శ్రీ. పి. ధర్మారెడ్డి,జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి, పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ పి. ఉమారెడ్డి, స్థానిక యం. పి. భాకర్ అలీ మీర్జా, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు రెండువందల మంది యూనిఫారములతోస్వయం సేవకులు మరియు పురప్రముఖులు ఐ. యన్. టి. యు సి. కన్వీనర్ శ్రీ వి గోవిందరావు పట్టణ యువజన కాంగ్రెస్ కమేటి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. నర్సింహారావు తదితరసంస్థల ప్రజానీకము కాదు.

శివవారము
సదాశివ్ చిత్రాస్:
బేగానా
సంగీతం: సపన్ జగ్‌మోహన్
★ ధర్మేంద్ర, సుప్రియ, సైలేష్‌కుమార్, మాధవి, బద్రీప్రసాద్, సునిల్ కుమార్, ఆగ.
రాయల్ - హైదరాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి
అలంకార్ చిత్రా (హైద్రాబాద్) సమర్పించు:
నాగదేవత
—తెలుగు—
రీగల్ సెలెక్టు
ఖైరతాబాద్ బొలారం
ఆటలు: 6-15, 9-30
—ఉషా ఫిలిమ్స్ విడుదల.

6 వ సంయుక్త వారం
రావల్ ఫిలిమ్స్:
దిల్ హితోహై



★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్‌హుసేన్, సలితా ఛటర్జీ, లీలా చిట్నీస్, బాబులు, పద్మినీ ప్రియదర్శిని, ఆగ.
దర్శకత్వం: పి. ఎల్. సంతోషి, సి. ఎల్. రావల్
సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.
జమ్‌ఖుద్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.



నేటి రాత్రి
గోపాల్ ప్రొడక్షన్స్
శ్రీ తిరుమలమ్మ కథ

నిర్మాత: డి. కృష్ణమూర్తి
దర్శకత్వం: బి ఎస్. నారాయణ
సంగీతం: పామర్తి, బి శంకర్‌రావు (హైదరాబాద్)
తా: ఎస్. వి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రాజసులోచన, హేమలత, సూర్యకాంతం, దుక్కిపాటివేణు, పద్మనాభ, పంగర, జానకిరాణి, జయలక్ష్మి, సుజాత.
కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు శ్రీరామ-వరంగల్
—పూర్ణా పిక్చర్స్ విడుదల

8వ సంయుక్త వారం!
ఉత్తమ హాస్యరస చిత్రం
సుభాష్ దేశాయ్ సమర్పించు:
బ్లఫ్ మాస్టర్

తా: షమ్మీకపూర్, సైరాబాను, లలితాపవార్, మోహన్ ఛోటి, టున్ టున్, ప్రాణ్.
దర్శకత్వం: మన్ మోహన్ దేశాయ్
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
అశోక్ - హైద్రాబాద్
శాయ్‌టాకీస్ - బొలారం
ఆటలు: 3-15, 6-30, 9-30
—తమేశ్ ఫిల్మ్స్ విడుదల

4 వ సంయుక్త వారం
రవీంద్ర ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి:
"లక్షాధికారి"

సాగర్ ప్యాలస్
హైద్రాబాద్ [illegible]
ఆటలు: [illegible]
లక్ష్మి [illegible]
వరంగల్ [illegible]
—[illegible]

శ్రీ త్యాగరాజ
"నౌకాచరిత్రం"
(సంగీత నృత్య నాటిక)
కుమారి కమల,
ఆమె బృందం
(రాధ, వాసంతి, లక్ష్మి, చంద్ర, షీల)

కృష్ణుడు, గోపికల కథగల చక్కటి సంగీత నృత్య ప్రదర్శన
నిర్వహణ: కమల
ప్రసిద్ధ నర్తకి లయకు, సుప్రసిద్ధ సంగీత దర్శకుని తాళానికి చక్కటి సమ్మేళనం
వరంగల్లు
అక్టోబరు 9వ తేదీన సాయంకాలం 7 గంటలకు
సుబేదారి వద్దగల ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాలలో
ప్రదర్శించబడును.
రేట్లు: రూ. 10, 5, 3, 2.
11 వ తేదీన నిజామాబాదులో
13, 14 తేదీలలో హైద్రాబాదులోని రవీంద్రభారతిలో
—: జాతీయ రక్షణ నిధికి :—
ఆంధ్రప్రదేశ్ పౌర రక్షణ సంఘం నిర్వహిస్తున్న ప్రదర్శన.

మీ శిరోజములకు
క్రొత్త శోభ
స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్
శిరోజములను మృదువుగాను పొగరుగాను వుంచుతుంది



కొద్దిగా స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్‌ను శిరోజాలకు రాసుకోండి. శిరోజములను మూడు భాగాలుగా విభజించండి; మధ్యభాగమును పైకెత్తి మరిపెట్టి పీటగా ప్రక్కకు చుట్టండి. మిగతా రెండుభాగములను అడ్డుగా ఆ చుట్టు చుట్టూ రెండువైపులా చుట్టండి అందంకార దస్తువుతో ఆ చుట్టును శృంగారించండి. చుట్ట క్రింది వైపు చెవుకభాగమును దువ్వినచో, మృదువైన శిరోజములకు పూర్తిగా అందమైన స్టయిల్ సమకూరుతుంది.



స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి.

కృష్ణా-గోదావరి నదీ జలాల పంపిణీ వివాదం

మధ్యవర్తిత్వానికి నివేదించాలని మైసూర్ ఇప్పట్లో ఒత్తిడి చేయబోదట

న్యూఢిల్లీ, అక్టోబరు 8

కృష్ణా-గోదావరి నదులలో జలాలను ఆయా రాష్ట్రాలమధ్యనంపే విషయాన్ని మధ్యవర్తిత్వానికి నివేదించాలని ఒత్తిడి చేయడం హర్షిస్తూ తగదనే తాము భావిస్తున్నట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఆ రాష్ట్ర శాసనసభలో తెలిపారు.

శ్రీ నిజలింగప్ప ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ నదీజలాల వివాదంలో ఇతర రాష్ట్రాలు ఏమి చేస్తాయో చేసిచూస్తామన్నారు.

ఈ నదుల జలాల పంపిణీపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్ణయాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నదని కేంద్ర ప్రభుత్వం ఇంకా ఈ విషయమై స్పష్టంగా ఏమీ చెప్పకున్నా వారు గూడా ఈ నిర్ణయాన్ని సవరించాలని తలుస్తున్నారన్నారు శ్రీ నిజలింగప్ప.

శ్రీశైలం ప్రాజెక్టును గూడా సవరించాలని మైసూరు ప్రభుత్వం కోరగలదా? అన్న ప్రశ్నకు అవునని సమాధానమిచ్చారు వీరు.

....—

పాకిస్తానీ ప్రచురణ నిషేధం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

ఇంటర్నేషనల్ పాకిస్తాన్ అను పాకిస్తానీ ప్రచురణను భారత ప్రభుత్వం నిషేధించినది.

ఈ పుస్తకాన్ని పాకిస్తాన్ ప్రభుత్వ ఫిలిమ్స్ మరియు ప్రచురణల శాఖ ప్రచురించింది. దీనిలో భారత రక్షణ నిబంధనల అనుసరించి అభ్యంతరకరమైన అంశాలున్నాయి.

నాగేశ్వరరావు, కృష్ణకుమారి అత్యుత్తమంగా నటించిన చిత్రం.

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు
పునర్జన్మ
నేడే చూడండి!
దీపక్ - హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30.
అంజలి - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30

28 వ వారం
బసంత్
ప్రతిరోజు 2-00, 6-00, 9-45
రాజరాజేశ్వరి - వరంగల్
లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి:
లవకుశ
నాగేశ్వరీ టాకీస్
కొత్తగూడెం

జాడ తెలియని 14 మంది అమెరికన్ల ఆచూకీ

టెక్సాస్, అక్టోబరు 8

గత వారం రోజులనుండి జాడ తెలియకుండా పోయిన 14 మంది అమెరికన్లను ఒక విమానం కనుగొన్నది. ఈ 14 మంది సురక్షితంగా, ఆరోగ్యకరంగా ఉన్నారని తెలుస్తున్నది. ఇక్కడొక నదివరకు బాటవేయడానికి ఈ అమెరికనులు ప్రయత్నించారు. వారికి ఆహార కొరత కలిగినట్లు భావించబడుతున్నది.

జామ్నగర్ జిల్లాలో మంచినీటి కొరత

జామ్నగర్, అక్టోబరు 8

జామ్నగర్ జిల్లాలో మంచినీటి కొరత పెరిగిపోతున్నదని జామ్నగర్ జిల్లా పంచాయతీ అధ్యక్షులు కె. ఎ. పటేల్ నిన్న ఇక్కడ తెలిపారు. ఈ జిల్లాలో 150 గ్రామాలలో మంచినీటి కొరత ఉన్నది.

డబీర్‌పుర డిపో కన్వీనర్ పదవి

శ్రీ వి. సుదర్శన్ రెడ్డి ఎన్నిక

హైదరాబాద్, అక్టో 8

డబీర్‌పుర డిపోకన్వీనర్ ఎన్నిక నిమిత్తము ఆదివారము ఉదయము డిపో చైర్మన్ శ్రీ ఎ. నారాయణ రెడ్డి అధ్యక్షతన వాణిజ్య మిటీ సభ్యుల సమావేశము జరిగినది. శ్రీ వి. సుదర్శన్ రెడ్డి కన్వీనర్ పదవికి కడగీవంగా యెన్నుకోబడినారు.

....—

కురుముర్తి-వనపర్తి రోడ్ల మధ్య రాకపోకలు

హైదరాబాదు, అక్టో 8

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ ద్రోణాచలం మీటరుగేజి సెక్షన్‌పై గల కురుముర్తి-వనపర్తి రోడ్డు స్టేషన్ల మధ్య నేరుగా రాకపోకల సంబంధాలు పునరుద్ధరింపబడినవి.

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు, అక్టోబరు 8

రూ. 27,958 అంచనా ఖర్చుపై తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా తాడితోటలోని ఎం. ఎస్. రామారావింగ్ మిల్లులకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి విద్యుచ్ఛక్తి బోర్డు ఛీఫ్ ఇంజనీరు అనుమతి ఇచ్చారు.

....—

నీటి సరఫరాలో ఆటంకం

హైదరాబాద్, అక్టోబరు 8

వాటర్ వర్క్సు శాఖ నారాయణగూడ రిజర్వాయరువద్ద కొన్నిజంక్షన్ పనులు జరుపుతున్నందువల్ల ఈ క్రింద పేర్కొన్న ప్రదేశాలలో అక్టోబరు 10వ తేదీన ఉదయము 9గంటలనుంచి సాయంత్రము 6 గంటలవరకు నీటిసరఫరా నిలిపి వేస్తారు. హార్డుకర్ బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, రాజ్ మొహల్లా.

తుపాకీ కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, అక్టోబరు 8

భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు మేడ్‌చల్ తాలూకా పామీరుపేట రేంజీలలో తుపాకీ కాల్పుల అభ్యాసము చేస్తుంది. ఈ అభ్యాసము అక్టోబరు 12వ తేదీ ఉదయము 8-30 నుండి సాయంకాలం 4గంటల వరకూ జరుగుతుంది.

సరిహద్దు గ్రామాలు: 1.ఉప్పరపల్లి, 2. బొమ్మరాసపేట, 3. పొన్నాల్, 4. కేశవపూర్, 5. అంకిరెడ్డిపల్లి, 6. గండినర్సంపల్లి.

హైదరాబాద్ సిందీ ప్రచార సభ వారు సచివాలయంలో ఏర్పాటు చేసిన హిందీ బోధనా తరగతులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ఈ నెల 5వ తేదీన ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

పొలాల్లోనూ, కర్మాగారాల్లోనూ అధికోత్పత్తి

నల్లగొండ రక్షణోత్సవంలో డాక్టరు లక్ష్మీనర్సయ్య విజ్ఞప్తి

నల్లగొండ, అక్టో 8

దేశ స్వాతంత్ర్య రక్షణకు ప్రజాస్వామ్య వర్ధతిద్వారా సామ్యవాద సమాజ స్థాపనాలక్ష్యం అవగాహనకు కర్మాగారాలలోనూ, పొలాలలోనూ అధికోత్పత్తి చేయాలని పరిశ్రమల మంత్రి డాక్టరు యస్.ఎన్. లక్ష్మీనరసయ్య ఇక్కడ అన్నారు.

రక్షణ, ప్రణాళికా ప్రచారముపై ప్రత్యేక కార్యక్రమం నల్లగొండలో అక్టోబరు 4నుండి 6వ తేదీవరకు నిర్వహింపబడినది.

ప్రణాళికా ప్రచార ప్రాంతీయాధికారి శ్రీ పి.ఎన్.వి. రావు మాట్లాడుతూ అత్యవసరపరిస్థితిలో రక్షణ, అభివృద్ధి కార్యక్రమాలపట్ల ప్రజల ఉత్సాహాన్ని పెంపొందించేందుకుగాను ఆంధ్రప్రదేశ్ అంతటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నవని అన్నారు. మూడురోజులపాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని పరిశ్రమల మంత్రి ప్రారంభోత్సవము చేశారు. శ్రీ టి. హయగ్రీవాచారి రెండవనాటి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

గ్రామీణ ప్రాంతాలలో ప్రచారాన్ని ఇతోధికముగా కొనసాగించాలని శ్రీ హయగ్రీవాచారి కోరారు.

మరి రోజు కార్యక్రమానికి నల్లగొండజిల్లా కలెక్టరు శ్రీ కె.బి. లాల్ అధ్యక్షత వహిస్తూ పంచాయతీరాజ్ ప్రాధాన్యమును వివరించారు.

శ్రీయుతులు టి. వెంకటనారాయణ, యమ్.జి. అన్సారీ, యం. శంకర్‌రావు, పి. వెంకటరామారావు, పి.వి. రంగారావు, కె.సి. వెంకటరామారావు మూడురోజులపాటు జరిగిన ఈ గోష్ఠిలో పాల్గొన్నారు. ఈ రక్షణ ఉత్సవం సందర్భంలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహింపబడినది.

....—

యోగవిద్యా సాధకులు

హిమాలయా ప్రాంత పవిత్ర సీమలను పర్యటించిన వారునగు శ్రీ కరుగంటి నరసింహ యోగి మహోపన్యాసములు గౌలిగూడా రామమందిరంలో 8వ తేదీ మంగళవారం మొదలు ప్రతి దినము సాయంత్రం 6గంటలు మొదలు 8 గంటల వరకు సుమారు 10 రోజులు జరుపబడుతాయి. ప్రతి దినము శ్రీ నరసింహయోగి బసలో యోగసాధనం నేర్చుకొనగోరు జిజ్ఞాసువులగు సాధకులకు యోగసాధనలు నేర్పెదరు. అసాధ్యమైన వ్యాధులకు కూడా సులభ యోగసాధనల ద్వారా చికిత్స చేయుదురు.

లార్డు రాబ్సన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 8

యు. కె. జాతీయ బొగ్గు బోర్డు చైర్మన్ లార్డు రాబ్సన్ మూడు రోజుల మకాంపై నేడు ఇక్కడికి వచ్చారు.

రాకపోకలు

రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అక్టోబరు 9 ఉదయం 9 గం.కు హైదరాబాదునుంచి కారులో బయలుదేరి నిజామాబాదు వెడతారు. వెంకట్రత్నాంబా బట్టల మిల్లుల కార్యాలయాన్ని ప్రారంభించిన పిమ్మట ఆయన అదే రాత్రి తిరిగి రాజధానికి వస్తారు. ఆయన మళ్ళీ అక్టోబరు 11 సాయంకాలం 5 గం.కు కారులో నిజాం సాగర్ వెళ్ళి, మళ్ళీ రాజధానికి 13న తిరిగి వస్తారు.

భవనాలు, గృహవసతి మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ అక్టోబరు 9 ఉదయం 8 గం.కు హైదరాబాదు నుంచి కారులో బయలుదేరి జగ్గయ్యపేట వెడతారు. అక్టోబరు 10 వ తేదీ ఉదయం ఆయన మొట్టమొదట గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవంలోను, అవనిగడ్డలో తూర్పుకాలవపై వంతెన ప్రారంభోత్సవంలోను పాల్గొంటారు. మధ్యాహ్నం ఆయన అవనిగడ్డం-కోడేరు రోడ్డును తనిఖీచేస్తారు. అక్టోబరు 11, 12 తేదీలలో ఆయన గుడివాడ, ఏలూరులకు వెడతారు. అక్టోబరు 13, 14 లలో కోడేరు పడవ రేవును, నరసాపురం రేవును తనిఖీ చేస్తారు. అక్టోబరు 15 న రాజధానికి తిరిగివస్తారు.

వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఏ. బలరామరెడ్డి అక్టోబరు 7 వ తేదీన హైదరాబాదునుంచి తిరుపతికి బయలుదేరివెళ్లారు. 9 వ తేదీన పలమనేరు తాలూకాలో పర్యటిస్తారు. పలమనేరు రామకప్పం పంచాయతీ సమితుల ఉత్సవాలలో పాల్గొంటారు. 10 వ తేదీన పుంగనూరు పంచాయతీ సమితి ఉత్సవాలకు హాజరవుతారు. అక్టోబరు 11 వ తేదీన తిరుపతిని, 12 వ తేదీన గూడూరును సందర్శించి 13 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

న్యాయ, సమాచారశాఖల మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, సైనిటాల్‌లో జరిగే యాత్రికాభివృద్ధి మండలి సమావేశానికి హాజరై ఢిల్లీ మార్గంగా లోగడ ప్రకటించబడినట్లుగా అక్టోబరు 21 వ తేదీనగాక అక్టోబరు 18 వ తేదీన విమానంలో హైదరాబాదుకు తిరిగి వస్తారు.

గుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీ నవాజ్‌జంగ్ అక్టోబరు 21 వ తేదీ ఉదయం బెంగుళూరు నుంచి రోడ్డు మార్గంగా హాల్సేహిల్స్ చేరుకుంటారు. అదేరోజు సాయంత్రం బెంగుళూరుకు బయలుదేరుతారు.

మాజీ కేంద్రహోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి హైద్రాబాద్‌కు అక్టోబరు 23 న వస్తారు. అదే రోజు ఉదయం 10-30 కు ఆయన ప్రకాశం హాలులో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు.

—

12 వ తరగతి వరకూ స్వర్ణకారుల పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యం

హైదరాబాద్, అక్టో 8

బంగారం కంట్రోలు నిబంధనలవల్ల వృత్తిని కోల్పోయిన స్వర్ణకారుల పిల్లలకు, కొన్ని షరతులకు లోబడి, 7 వ ఫారం వరకు ఉచిత విద్యాసౌకర్యం కల్పించవలెనని గత జూలైలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వుత్తర్వు చేసినది.

ఈ సౌకర్యాన్ని 12 వ తరగతి వరకు వుచితవిద్యకు యేర్పాటు చేయవలెనని యిప్పుడు ప్రభుత్వం వుత్తర్వు చేసింది.

ఈ పథకాన్ని 1963-64 విద్యాసంవత్సరం ఆరంభం నుంచి అమలు పరచాలని కూడా ప్రభుత్వం వుత్తర్వు చేసింది.

సచివాలయ ఉద్యోగులకు హిందీ తరగతుల ఏర్పాటు

హైదరాబాద్, అక్టో 8

హైదరాబాద్‌లోని హిందీ ప్రచార సభ ఆధ్వర్యాన సచివాలయం ఆవరణలో ఏర్పాటైన హిందీ తరగతులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ప్రారంభోత్సవం చేశారు. సచివాలయంలోని ఉద్యోగుల సౌకర్యార్థం ఈ తరగతులు ఏర్పాటు చేయబడినవి.

హిందీప్రాముఖ్యమును శ్రీపాయ్ పేర్కొంటూ, హిందీ వ్యాప్తి దేశ ఐక్యతకు దోహదం చేస్తుందన్నారు. సభ కార్యదర్శి డా॥ రాజకిశోర్ పాండే శ్రీ పాయ్‌కు, సదస్యులకు స్వాగతం చెప్పారు. డా॥ ఏకనాథ్ ప్రసాద్ కృతజ్ఞతలు తెల్పారు.

....—....

లేఖావళి

జోగిపేటలో కల్తీనూనె విక్రయం

ఆర్యా!

మెదక్ జిల్లాలో కెల్ల జోగిపేట ప్రధాన వ్యాపారకేంద్రం, ఈ పట్టణానికి చెందిన కొందరు మంచి నూనె వ్యాపారస్తులు హైదరాబాదు నుండి మంచినూనె ఖరీదు చేసుకుని అందులో ఏదో ఒకరకమైన తక్కువధర నూనె కలిపితెచ్చి అమాయక ప్రజలకు తక్కువ ధరకు యిచ్చి ప్రజలను మోసపుచ్చి తక్కువధరకు యిస్తున్నారు.

దానిఫలితంగా కల్తీనూనె వాడినవారికి అనేక బీదప్రజల ఆరోగ్యం చెడి, వాంతులకు అనేకరకాల వ్యాధులకు గురి అవుతున్నారు.

ఈ పట్టణములో ప్రజలకు దీని ఫలితముగా వ్యాధిపీడితులు అనేక బాధలకు గురి అయినారు. కావున ప్రభుత్వము వారు యిన్స్‌పెక్టర్లను పంపి యిన్స్‌పెక్షను చేసినఎడల నూనెకాక అనేక కల్తీ ఆహార పదార్థాలు విక్రయించే వ్యాపారస్తులు పట్టుబడగలరు.

ఇట్లు
ఒక పౌరుడు

....

అల్లాదుర్గంలో చక్కెర అక్రమ పంపిణీ

ఆర్యా!

అల్లాదుర్గంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యమున చక్కెర ప్రజలకు సరఫరా చేయబడుచున్నది. వారు తమ అధికారాన్ని సద్వినియోగ పరచుకోకుండ తమకు కావలసినవాళ్ళకు అధికముగా పంపకము చేసి, మిగత ప్రజలకు అసలే లేదని అంటున్నారు, కొందరికి చక్కెర తీసుకొనుటకు అనుమతి పత్రములు ఒసంగి తర్వాత వెళ్లుతే లేదనడము జరుగుచున్నది. మరి ఈ చక్కెర ఎక్కడమాయమౌతున్నదో? అమాయక బీదప్రజలకు తెలియక అనేక కష్టాల పాలవుతున్నారు. ప్రభుత్వం ఈ విషయమై వెంటనే తగుచర్య గైకొనాలి.

ఇట్లు
పిచి కె. దుర్గయ్య
గ్రంథాలయ కార్యదర్శి

....—

శ్రీమతి అల్లూరి అన్నపూర్ణమ్మ

రాష్ట్ర శాసనమండలికి కాంగ్రెస్ అభ్యర్థిని

హైదరాబాదు, అక్టోబరు 8

మాజీ మంత్రి అల్లూరి సత్యనారాయణ రాజు మృతివల్ల శాసనమండలికి ఏర్పడిన ఖాళీకి అతని సతీమణి శ్రీమతి అన్నపూర్ణమ్మను అభ్యర్థినిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ కాంగ్రెస్ కేంద్రపార్లమెంటరీ బోర్డుకు సిఫారసు చేసింది.

భువనగిరిలో అనావృష్టి వల్లపంటలకు తీవ్రనష్టం

పన్నులు మాఫీ చేయాలని రైతాంగం విజ్ఞప్తి

(గోలకొండ పత్రిక విలేకరి)

భువనగిరి, అక్టో 8

ఈ సంవత్సరము వర్షాకాలము ప్రారంభించిననుండి ఇప్పటివరకు భువనగిరి తాలూకాలో భారీ వర్షములు సరిగాకురువనందువలన ఇక్కడ వేసినపైరులు జొన్న, సజ్జ, వేరుసెనగ పొగాకు, ధనియాలు, అముదము, కందులు, పెసలు, సెనగలు, రేగటి భూములలో మాగి జొన్నలు, మిరప, ఇతర మెట్ట ధాన్యపు పంటలకు చాలా నష్టము కలిగినది.

జానులకి దవేసిన వరిపంటకు నీరు లేక కొంత నష్టము కలిగినది. యీ సంవత్సరం చెరువులు, కుంటలలో నీరు లేక వరి సేద్యము కూడ మొక్కువ వేయటము జరుగలేదు. జానుల క్రింద వేసిన ధాన్యపు పైరులకు మోటల ద్వారా నీరు పారునలవేసినప్పటికైనా కొన్ని కొన్ని గ్రామముల జానుల్లో నీరు సరిపోవడము లేదు.

రైతులు తమ పశువుల మేతకొరకు చాలా ఇబ్బంది పడుచున్నారు. ఈ తరుణములో ప్రభుత్వము వారు రైతులకు సబ్సిడీ జానుల పరమ్మతు చేయుటకొరకు మరియు పశువుల మేతకు ధన సహాయముచేసి గ్రామములలో ఉన్న రైతు కార్మికులకు పని కల్పించేందుకు గ్రామములలో రోడ్లు, చెరువులు, కుంటలు మరమ్మతు పనుల కొరకు డబ్బు కేటాయించి మరియు ప్రభుత్వమునకు రైతులు చెల్లించే ఋణములను వసూలు చేయకుండా కొన్ని ప్రభుత్వ పన్నులు మాఫీచేయగలరని రైతులు కోరుచున్నారు.

భువనగిరి హోటళ్ళలో అశుచివిలయతాండవం: మున్సిపాల్టీ మౌనం

ప్రముఖ వ్యాపార కేంద్రమైన భువనగిరి పౌనుకు సరిసర గ్రామాల నుండి వేలాది ప్రజలు సరుకులు అమ్మి, కొనుక్కొని ఇతర అవసరములు, ప్రభుత్వ కార్యకలాపములు తీర్చుకొనుటకు వస్తారు. ప్రజల సౌకర్యము కొరకు పదహారు హోటళ్లు ఉన్నవి. ప్రతి హోటలుకు ప్రజల రద్దీ ఎక్కువగానే ఉన్నది. కాని ఏ హోటళ్లలో చూడా భోజనం, ఫలహారం, కాఫీ, టీ శుభ్రముగాలేవు. మరియు టేబుళ్లపై ఈగల గూడి విపరీతం. వీటిలో చెత్త చెదారము ఉంటుంది. ఘాహారములను క్రిముల బారి నుండి భద్రపరచు అలమారులు లేనందువలన ఎలుకలు దాడి చేయడంకద్దు. అంతే కాకుండా అంటు వ్యాధులతో పీడితులైన వారు సైతం హోటళ్లకువచ్చి భుజిస్తారు.

అందువలన ప్రమాదకరమైన వ్యాధులు సంభవించు సూచనలు కన్పిస్తున్నవి. ఇట్టి హోటళ్ళు అపరిశుభ్రముగా నడుస్తున్నాయని తెలిసికూడా మున్సిపల్ వారు ఎంటి పారిక చేయలేదు. మున్సిపల్ అధికారుల మౌనమువలన హోటలు యజమానులు యథాస్థితికి అలవడినారని ప్రజలు భావిస్తున్నారు. మున్సిపల్ వారు పౌనులో ఉన్న హోటళ్లను శుభ్రముగా ఉంచుటకుగాను యజమానులను పిలిపించి హెచ్చరిక చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వినోద యాత్రికుల సౌకర్యాలు

సైనిటాల్‌లో సమితిసమావేశం

న్యూఢిల్లీ, అక్టో 8

వినోద యాత్రికుల సౌకర్యాలు పెంపొందించడం గురించి ఆలోచించే సమితి సప్తమ సమావేశం ఈనెల 12 నుంచి 14వరకు సైనిటాల్‌లో జరుగుతుంది. ఇతర దేశాల నుంచి వినోద యాత్రికులను ఈ దేశానికి ఎక్కువగా ఆకర్షించటానికి ఈ దేశములో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వినోదయాత్రలను అధికంచేయటానికి తీసుకోవలసిన చర్యలను గురించి ఈ సమితి సిఫార్సులు చేస్తుంది. కేంద్రములోను, రాష్ట్రాలలోనూ వినోద యాత్రా వ్యవహారాల శాఖల మంత్రులూ, వినోదయాత్రా విషయాలకు సంబంధించిన శాఖలూ, సంస్థలూ మొదలయినవాటి ప్రతినిధులూ ఈ సమితిలో సభ్యులు.

ఎన్నుకొన్న వినోదయాత్రా కేంద్రాల సంఘటితాభివృద్ధి కొత్తహోటళ్ళను యేర్పాటు చేయటములో రాష్ట్రాల నుంచి ఆర్థిక సహాయము, రవాణాసౌకర్యాలూ, వినోదయాత్రలలో ప్రజలలో ఉత్సాహం పెంపొందించటానికి తీసుకోవలసిన చర్యలూ, మొదలయిన విషయాలను ఈ సందర్భములో చర్చిస్తారు.



అతిముఖికి నీటిని, మురుగు కాల్వలలో నుంచి తీసిన నీటిని కూడా పరిశుభ్రం చేసి త్రాగేనీరుగా మార్చగల నూతన ప్రయోగ విధానము ఒకటి "అధికోష్ణతలో క్లైనెక్టైజింగ్ పద్ధతి" న్యూజెర్సీలో కనిపెట్టబడింది.

బీద్ద లివర్ వ్యాధిని ముందరనీయ వద్దు
వ్యాధి లక్షణాలు కనిపించగానే జమ్మీవారి పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు చికిత్స చేయటంలో వారికి 60 సంవత్సరాల పైగా అనుభవమున్నది.
జమ్మీవారి
లివర్‌క్యూర్
పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము
జమ్మీవారి దాతృత్వ ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా వస్తారు.
వివరాలకు వ్రాయండి:
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
హెడ్ ఆఫీసు: మద్రాసు.4.
బ్రాంచీలు: బొంబాయి.4 — బెంగుళూరు.2 — కలకత్తా.7 — ఢిల్లీ.6 — కుంభకోణం — లక్నో.1 — నాగపూరు.1 — పాట్నా.1 — తిరువరూర్.2 — విజయవాడ.3 — విజయనగరం.
JV-15 TE

ప్రారంభోత్సవం
హింద్ ఖండ్‌సారి సుగర్ మిల్స్
సులేమాన్‌నగర్, బోధన్ తాలూకా
నిజామాబాద్ జిల్లా (ఆం. ప్ర)
నేడే
9-10-1963 బుధవారం ఉ॥ 11-15 గం.
(ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి)
డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్యగారిచే
ప్రారంభించబడును.
మిత్రులకు స్వాగతం
సోకర్ మల్ అగర్వాల్
గమనిక: సులేమాన్‌నగర్ బోధన్‌నుండి 7 మైళ్ళ దూరంలో వున్నది.
A. A.

త్వరలో విడుదల
శాస్త్రీయమైన పాటలు, సొంపైన నృత్యములతో వినోదమునిచ్చు ఉత్తమ చిత్రం.
ఎవరెస్టు పిక్చర్స్:
సునేరి నాగిన్
(ఈస్టుమన్ కలర్‌లో 9 రీల్స్ గలవు)
దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ.
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.
రాయల్ హైద్రాబాద్ — కృష్ణా హైద్రాబాద్ — మనోహర్ సికింద్రాబాద్
—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad, A. P.